ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

సకల సమస్యలూ ముంచెత్తినపుడు కనిపించని దేవుడ్ని నమ్ముకుని మనసు కుదుటపరచుకుంటాం. అనారోగ్యం ముట్టడించి ఆందోళనపరచినపుడు కనిపించే వైద్యుల మీద భారం వేసి చేతులు జోడిస్తాం. గంభీరంగా కనిపించే డాక్టర్ల తెల్లకోటు వెనుక నిరంతరం ఒక కల్లోలం సుడులు తిరుగుతూ ఉంటుంది. ప్రతి క్షణం ఒక సవాలే. ప్రతి రోగీ ఒక పాఠమే. ముఖ్యంగా అరకొర వసతుల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉప్పెనలా వచ్చిపడే కేసుల నడుమ ప్రతి డాక్టర్ చేసేది వైద్యావధానమే. మతం చూడరు. కులం చూడరు. రోగి స్తోమత చూడరు. ప్రతి ప్రాణం కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తారు. చదువుకున్న శాస్త్రానికి కూడా ఒక్కోసారి రోగం అర్థం కాదు. పరిస్థితి విషమించిన విపత్కర సమయంలో తీసుకునే నిర్ణయం కీలకమైనది. అది అన్నిసార్లూ ఉద్యోగ నియమాలకు లోబడి ఉండదు. మందులతో కాక మనసుతో వైద్యం చేయాల్సిన సందర్భాలే ఎక్కువగా ఉంటాయి. రోగి బంధువుల ఆగ్రహావేశాలకూ బలికావలసి ఉంటుంది. అటువంటి విషమ సమయాలను ఎదుర్కొన్న ప్రసిద్ధ డాక్టర్ల అనుభవాల సమాహారమే ఇది.



కనిపించే దేవుళ్లకు వందనం

ఎదుర్కొన్న విషమ సందర్భాలపై ప్రసిద్ధ వైద్య నిపుణుల జ్ఞాపకానుభవాలు



డాక్టర్ గణపతి సుబ్రమణ్యం
సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్

తిరుపతిలో కూడా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. ప్రత్యేక విమానాల్లో గుండెను తీసుకువచ్చి అవసరమైనవారికి శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆస్పత్రిలో అమరుస్తున్నారు. ఈ అద్భుతం చేస్తున్నవారిలో ముఖ్యులు డాక్టర్ గణపతి సుబ్రమణ్యం. సీనియర్ కార్డియో థొరాసిక్ సర్జన్. వైద్య రంగంలో పాతికేళ్లకు పైగా అనుభవం. ఢిల్లీ ఎయిమ్స్‌లో ఎంసీహెచ్ (కార్డియోథొరాసిక్ సర్జరీ) చేసిన ఆయన ఆస్ట్రేలియా, చెన్నైల్లో గుండె మార్పిడి శస్త్రచికిత్సపై అధ్యయనం చేశారు. అనుభవం సంపాదించారు. అపోలో ఆస్పత్రిలో పనిచేస్తూ, 2021లో శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆస్పత్రికి వచ్చారు. సీనియర్ సీటీ సర్జన్‌గా తిరుపతిలో గుండె మార్పిడి ఆపరేషన్లు చేస్తూ, పిల్లల గుండె జబ్బులకు చికిత్స అందిస్తున్నారు.

గుండె మార్చడమా మానడమా..

ఆ పిల్లాడికి 15ఏళ్లుంటుంది. గుండె జబ్బుతో శ్రీపద్మావతి హృదయాలయ ఆస్పత్రికి వచ్చాడు. పరీక్షలు చేశాం. గుండె పంపింగ్ ఛాంబర్‌లో రక్తపు గడ్డలున్నట్టు గుర్తించాం. గుండె జబ్బులున్నవారిలో ఇది చాలా అరుదు. కృత్రిమ పరికరం కూడా పెట్టలేని పరిస్థితి. దీనికి గుండె మార్పిడి ఒక్కటే మార్గం. సరిగ్గా అప్పుడే బ్రెయిన్ డెడ్ వ్యక్తికి సంబంధించిన డోనర్ అలర్ట్ వచ్చింది. అదృష్టవశాత్తూ మార్పిడి కోసం గుండె దొరికే అవకాశం ఉంది. ఆ పిల్లాడికి గుండె మార్పిడి చేయాలని నిర్ణయించుకున్నాం. అయితే వాళ్లది చాలా పేద కుటుంబం. గుండె మార్పిడి తర్వాత కూడా చాల ఖర్చు అవుతుంది. క్రమం తప్పకుండా డాక్టర్‌ను కలుస్తూ, మందులు వేసుకుంటుండాలి. అలా చేస్తారో లేదోనన్న అనుమానం కలిగింది. తగిన అవగాహన కల్పిద్దామనుకుని ఆపరేషన్‌కు సిద్ధపడ్డాం. అన్ని పరీక్షలూ చేసిన తర్వాత ఊపిరితిత్తుల్లో ఫ్లూయిడ్ ఉన్నట్టు గుర్తించాం. గుండె పని తీరు విఫలమైన రోగుల్లో ఇది సాధారణమే. అందుకే ఆపరేషన్‌కు అన్నీ సిద్ధం చేసుకున్నాం. అయితే అది ఫ్లూయిడ్ కాదని, కుడివైపు ఉన్న లంగ్‌కు ఇన్‌ఫెక్షన్ అని తేలింది. లంగ్ ఇన్‌ఫెక్షన్ ఉంటే గుండె మార్పిడి చేయకూడదు. మెత్తగా ఉండాల్సిన లంగ్ గట్టిగా మారిపోయి ఉంది. గుండె మార్పిడి తర్వాత ఇచ్చే డ్రగ్స్ వలన ఊపిరితిత్తులు ఇంకా ప్రమాదకర పరిస్థితికి వెళ్లొచ్చు. ఇటువంటి స్థితిలో ఏం చేయాలి? ఇంతలో డోనర్ హార్ట్ వచ్చేసింది. వేరే దారిలేదు. గుండె మార్చకపోయినా ప్రాణానికి ప్రమాదమే. అందుకే ముందుకు వెళ్లాలనే నిర్ణయించుకున్నాం. ఆపరేషన్ చేసేశాం. ఇన్‌ఫెక్షన్ మరింత ఎక్కువై లైఫ్ రిస్క్ అయ్యే అవకాశం ఉంది. పల్మనాలజిస్ట్ ఓపీనియన్‌తో పోస్ట్ ఆపరేటివ్ కేర్ తీసుకున్నాం. వైద్యశాస్త్రంలో కూడా కొన్నిసార్లు అద్భుతాలు జరుగుతాయి. అదృష్టవశాత్తూ క్రమంగా ఆపిల్లాడికి లంగ్ ఇన్‌ఫెక్షన్ తగ్గింది. గుండె మార్పిడి చేసుకున్న అతను ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడు. రెగ్యులర్‌గా చెకప్‌కి వస్తున్నాడు. మందులు వేసుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్నాడు. ఆ పిల్లాడి మొహంలో కనిపించే వెలుగు చాలదా ఒక డాక్టర్‌గా జీవితాంతం తృప్తి పడడానికి. స్విమ్స్ డాక్టర్ అల్లాడి మోహన్ ఒకసారి అన్నమాట గుర్తుకువస్తుంటుంది. 'ఇక్కడ ఒక్కోసారి అల్లోపతి, హోమియోపతి కన్నా కొండపై ఉన్న వెంకటాచలపతి వైద్యం పనిచేస్తుంటుంది' అని ఆస్పత్రిలోని వెంకన్న ఫొటో వైపు చూస్తూ చెప్పారు. నిజమే కదా!"

కోవిడ్ గడగడలాడించిన కాలంలో ఎందరికో ఆపద్బాంధవుడిగా నిలిచిన డాక్టర్.. పీజే నాయుడు. ఆస్టర్ నారాయణాద్రిలో సీనియర్ జనరల్ కన్సల్టెంట్‌గా ఉన్నారు. కరోనా కల్లోలం సృష్టిస్తున్న రోజుల్లో వైద్యుడిగా ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివి. రోజుకు 12గంటలకు పైగా పీపీఈ కిట్ ధరించి కొవిడ్ వార్డుల్లోనే గడిపారు. సహచర వైద్యులకూ, సిబ్బందికీ ధైర్యం చెబుతూ, భరోసానిస్తూ రోగులకు సేవలందించారు. ఒక యోధుడిలా కొవిడ్‌పై యుద్ధం చేశారు.



డాక్టర్ పీజే నాయుడు
ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి

12గంటలూ పీపీఈ సూట్‌లో..

కొవిడ్ పీరియడ్ నా కెరీర్‌లో అతిక్లిష్టమైన సమయం. నేను వైద్యం చేసిన ప్రతి బాధితుడూ నాకొక జ్ఞాపకమే. కొవిడ్ అంటే అందరూ భయపడుతున్న రోజుల్లో పీపీఈ కిట్ ధరించి ఉదయం ఏడు నుంచి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయంగా పనిచేయాల్సి వచ్చింది. ఆ సమయంలో సన్నిహితులు, సహచర వైద్యులు కూడా కొవిడ్‌తో అడ్మిట్ అవుతున్నారు. వారిని వెంటిలేటర్ మీద ప్రమాదకర పరిస్థితుల్లో చూస్తుంటే గుండె తరుక్కుపోయేది. వైద్యుడిగా ఆ పరిస్థితి నన్ను బలహీనపరచకుండా చూసుకోవడం అన్నింటికన్నా పెద్ద సవాలుగా మారింది. అదొక యుద్ధ క్షేత్రం. వెనుతిరిగే సమయమూ లేదు. అవకాశమూ ఉండదు. కనిపించని క్రిమితో ప్రాణాలకు వెరవకుండా యుద్ధం చేయడమే. వెనుదిరగలేదు. ప్రతి కేసూ భిన్నమైనదే. పుస్తకాల చదువుకు అనుభవాన్ని జోడించి వైద్యం చేయాలి. ఊపిరాడని స్థితిలో వచ్చి చేరే బాధితులు.. వాళ్ల కోసం బంధుమిత్రుల ఆందోళనతో కూడిన ఒత్తిళ్లు, వీఐపీల ఫోన్లు... కొవిడ్ కాలంలో దాదాపు పదివేల మంది బాధితులకు వైద్యసేవలు అందించి ఉంటా. ఒక వైద్యుడిగా బహుశా జీవితకాలంలో దక్కే అనుభవాలను కొవిడ్.. ఏడాదిలో నాకు ఇచ్చింది. ప్రాణాలొడ్డి చేసిన ఆ పోరాటం వృథా కాలేదు. ఇప్పటికీ నన్ను చాలామంది గుర్తుపట్టి చేతులు జోడించి పకలరిస్తూ ఉంటారు. 'మీరు మా ఇంట్లోవాళ్లకు కొవిడ్‌లో వైద్యం చేశారు. దేవుడు సర్' అంటుంటారు. ఆ తర్వాత నన్ను ఒక మాట అడుగుతుంటారు. 'కొవిడ్‌లో భయపడకుండా ఎలా ఉన్నారు?' అని. వారికి నేను చెప్పే సమాధానం ఒక్కటే.. 'నేను స్వామి సన్నిధిలో సేవ చేస్తున్నా. నన్ను ఆయనే చూసుకుంటారు' అని. అదే జరిగింది."



డాక్టర్ పార్థసారథిరెడ్డి
సీనియర్ గైనకాలజిస్ట్

సాధారణంగా పురుష వైద్యులు గైనకాలజీ కోర్సును పెద్దగా ఎంచుకోరు. డాక్టర్ పార్థసారథిరెడ్డి మాత్రం గైనకాలజీ చేసి, నిపుణుడైన వైద్యుడిగా తిరుపతి నగరంలో పేరుపొందారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఉన్నారు. పాతికేళ్లకు పైగా అనుభవం. పేదలు ఆయన్ని వెతుక్కుంటూ వస్తారు. ప్రసూతి ఆస్పత్రిలో ఆయన ఓపీకి చాలా డిమాండు. సాయంత్రం వేళ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోనూ సేవలందిస్తారు. తక్కువ ఖర్చుతో కాన్పులు చేస్తారు. అనవసర సిజేరియన్‌లను ప్రోత్సహించరు.

అర్ధరాత్రి యుద్ధం

పదేళ్ల కిందట.. గర్భంతో ఉందంటూ ఒక మహిళను తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆమెది వెంకటగిరి. ఆపరేషన్ చేసి బిడ్డను తీయమన్నారు. కడుపు నొప్పితో ఆమె మెలికలు తిరిగిపోతోంది. స్కానింగ్ చేశాం. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా ప్రాథమిక అంచనాకు వచ్చాం. అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని నిర్ణయించాం. రాత్రి 10 గంటలకు ఆపరేషన్ మొదలుపెట్టాం. సిజేరియన్ కోసం పొట్ట దగ్గర కట్ చేసి చేయిపెట్టగానే పెద్దరక్తనాళంలో గడ్డ పగిలిపోయి, విపరీతమైన రక్తస్రావం జరిగింది. గుండెనుంచి వచ్చే ధమనిలో (కిడ్నీల సమీపంలో) పెద్దగడ్డ (ఇలియాక్ ఆర్టరీ ఎన్యూరిజమ్) పెరిగి ఉంది. నిజానికి గర్భాశ్రయంలో బిడ్డ లేదు. ఆపరేషన్ ప్రక్రియ మొదలుపెట్టగానే గడ్డ పగిలిపోయింది. విపత్కర పరిస్థితి. వెంటనే రుయానుంచి యూరాలజిస్ట్ డాక్టర్ రమేష్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ భారతిని పిలిపించాం. ఈలోగానే ఆమెకు మూడు సార్లు కార్డియాక్ అరెస్టు వచ్చింది. పరిస్థితి వివరించగానే స్విమ్స్‌నుంచి ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ అబాచంద్రన్ వచ్చారు. ఆపరేషన్ కొనసాగింది. రాత్రి పది గంటలకు మొదలైన ఆపరేషన్ పూర్తయ్యేసరికి తెల్లవారుజాము 4గంటలైంది. విజయవంతంగా రక్తనాళాన్ని సరిచేశాం. అయితే ఆమెకు వెంటిలేటర్ సహాయం కావాలి. స్విమ్స్‌కు తీసుకువెళ్లాలి. మధ్యలో ఏం జరుగుతుందో తెలీదు. నేనే దగ్గరుండి తీసుకెళ్లా. అక్కడ రూ.3వేలు అడ్వాన్స్ కట్టమన్నారు. రోగి సహాయకుల దగ్గర డబ్బులు లేవు. నా దగ్గర ఉన్న డబ్బులు కట్టేసి అడ్మిట్ చేశా. ఆ అర్ధరాత్రి ఒక యుద్ధంలా సాగింది. ప్రతి క్షణం టెన్షన్‌తో గడిచింది. సమయానికి అందరు డాక్టర్లూ వచ్చి సహకరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల గురించి చులకనగా మాట్లాడేవాళ్లకు ఇటువంటివి అర్థమైతే బావుండును. రెండు రోజులకే ఆమె కోలుకున్నారు. డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళుతూ నా దగ్గరకొచ్చి చేతులు జోడించిన ఆమె కళ్లలో తొణికిసలాడిన నీటి పొరను చూసి నాకళ్లు కూడా చెమ్మగిల్లాయి.. అయితే ఆ ప్రాణాన్ని కాపాడగలిగాము కదా అనే ఆనందంతో."



డాక్టర్ పెన్నా కృష్ణప్రశాంతి
సీనియర్ ఫిజీషియన్

వైద్యరంగంలో పరిచయం అక్కర్లేని పేరు డాక్టర్ పెన్నా కృష్ణప్రశాంతి. ఆరోగ్యపరంగా జిల్లాకు ఏ కష్టం వచ్చినా యంత్రాంగానికి వెంటనే ఆమె గుర్తుకొస్తారు. కొవిడ్ విపత్తులో ప్రతినిత్యం ఇటు మాధ్యమాల ద్వారా, అటు కొవిడ్ వార్ కమిటీలోనూ చురుకైన పాత్ర పోషించారు. వైద్యానికి మానవీయతను జోడించిన అరుదైన వైద్యురాలు. ప్రభుత్వ పాఠశాలల్లోని బాలబాలికలకు శారీరక అవగాహన కల్పిస్తుంటారు. షుగర్ వ్యాధి ప్రభావాల మీద విశేష అధ్యయనం చేశారు. అనేక దేశాల వైద్య సెమినార్లలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ బైరాక్ (బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్) ఇండిపెండెంట్ డైరెక్టర్. తెలుగు రాష్ట్రాల నుంచి బైరాక్‌కు ఎంపికైన తొలి ప్రతినిధిగా చరిత్ర సృష్టించి తిరుపతి ప్రైడ్‌గా నిలిచారు.

భారతి నేర్పిన పాఠం

నేను రుయాలో పనిచేస్తున్న రోజులు అవి. సూళ్లూరుపేట ప్రాంతం నుంచి భారతి అనే అమ్మాయి తీవ్ర రక్తహీనతతో వచ్చింది. ఏప్లాస్టిక్ అనీమియా. రక్తహీనతతో పాటూ ప్లేట్‌లెట్‌లు తగ్గిపోయి ఆమె శారీరక స్థితి దారుణంగా ఉంది. అప్పట్లో తిరుపతిలో హెమటాలజీ కూడా లేదు. తగిన పరీక్షలు చేయించుకోవడానికి వాళ్ల దగ్గర డబ్బులులేవు. కూలి చేస్తే తప్ప కూడులేని కుటుంబానికి ఆ పిల్లకి వైద్యం చేయించడం అసాధ్యం. పెద్ద ఆస్పత్రులకు వెళ్లలేరు. ప్రభుత్వ ఆస్పత్రి కాబట్టి రుయాకి వచ్చారు. తక్షణం పరీక్షలు చేయించాలి. వెంటనే వైద్యం మొదలు పెట్టాలి. వాళ్ల నాన్న వైద్యం చేయించలేమని చేతులెత్తేశాడు. టీనేజ్‌లోకి ప్రవేశిస్తున్న ఆ పాపను చూస్తే గుండె తరుక్కుపోతోంది. అలా వదిలేయలేకపోయాను. నా జీతం అప్పుడు రూ.6,500. ఆనెల జీతంలోనుంచి వెయ్యి రూపాయలు ఇచ్చి వైద్య పరీక్షలు చేయించాను. రుయాలో అడ్మిట్ చేయించాను. ఆ అమ్మాయి పరిస్థితిని వివరిస్తూ సాయం కోసం మీడియాలో కథనాలు వచ్చేలా చేశాను. ఎందరో దాతలు ముందుకొచ్చారు. అప్పటి ఎంపీ డాక్టర్ చింతామోహన్‌కి చెప్పి ఎంపీ నిధుల నుంచి రూ.12వేలు ఇప్పించాను. ఆతర్వాత వేలూరు సీఎంసీ ఆస్పత్రికి రెఫర్ చేశాం. వైద్యం కొనసాగింది. జీవితం మీద ఆశ పెంచుతూ ఆ పాపతో తరచూ మాట్లాడిన మాటలు చాలా పనిచేశాయి. ఆమెతో ఆత్మవిశ్వాసం పెరిగింది. బేలగా, బలహీనంగా ఆస్పత్రికి వచ్చిన అమ్మాయి దృఢంగా మారింది. క్రమంగా కోలుకుంది. ప్రాణాలతో తిరిగి రాదు అనుకున్న ఆ అమ్మాయి ఆరోగ్యంగా తిరిగి ఊరికి వెళ్లింది. చదువు కొనసాగించింది. అందుకు గ్రామస్తులు, టీచర్లు సహకరించారు. బీఎడ్ పూర్తిచేసింది. ఉద్యోగం సంపాదించింది. పెళ్లి కూడా చేసుకుంది. నేనూ వెళ్లాను. గలగలా మాట్లాడుతూ ఒక ఉత్సవంలా కనిపిస్తున్న భారతిని చూసినపుడు డాక్టర్‌గా కలిగిన ఆనందం వర్ణించలేనిది. ఆమెకు నేను చేసిన సాయం వెయ్యి రూపాయలు మాత్రమే. కానీ అవసర సమయంలో చేసిన ఆ వెయ్యి, ఇంకెన్నో వేలు వచ్చేలా దారి వేసింది. ఆమె ప్రాణాలు నిలిపింది. ఒక డాక్టర్, తమ దగ్గరకు వచ్చినవారి రోగాన్ని మాత్రమే చూస్తే సరిపోదు. మందులు మాత్రమే పరిష్కారం కాదు. వాళ్ల సామాజిక, ఆర్థిక పరిస్థితులు గమనించి చెప్పే మాటలు, ఇచ్చే ధైర్యం, భరోసా, సరైన సమయంలో చేసే సహాయం ఒక కుటుంబాన్నే నిలబెడతాయి అనే పాఠం భారతి సంఘటన నుంచి నేను నేర్చుకున్నాను."



శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానము
శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా - 517 644

బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.సి1/2715(ఎ)/2024, తేది:25-06-2024

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం హక్కు భుక్తములలో గల ఈ క్రింది తెల్పిన గ్రామాలలో ఉన్న దేవస్థానం భూములను స్వాధీనం చేయబడు దినము నుండి (3) అనగా 2024 నుండి 2027 సంవత్సరముల కాలమునకు లీజు హక్కునకు బహిరంగ వేలము నిర్వహించబడుచున్నది. ఆసక్తి గల రైతులు తమ డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనవచ్చును.

తిరుపతి జిల్లా

వ. సం	గ్రామం పేరు	విస్తీర్ణం	ధరావత్తు డిపాజిట్	తేది & సమయము
1.	అంజూరు గ్రామం	ఎ.2.04సెం	రూ.5000/-	తేది:18-07-2024 ఉ: 10.30గం.
2.	బోడిరెడ్డి కండ్రిగ (మహాదేవపురం)	ఎ.1.05సెం	రూ.5000/-	తేది:18-07-2024 మ: 3.00గం.
3.	పెళ్ళకూరు గ్రామం&మం	ఎ.1.09సెం	రూ.5000/-	తేది:19-07-2024 ఉ: 10.30గం.
4.	పెద్దకన్నలి గ్రామం (తొట్టంబేడు మం)	ఎ.1.31సెం ఎ.0.39సెం	రూ.10000/- రూ. 5000/-	తేది:19-07-2024 మ: 3.00గం.
5.	సుబ్బనాయుడు కండ్రిగ గ్రామం (శ్రీకాళహస్తి మం)	ఎ.8.08సెం	రూ.40000/-	తేది:20-07-2024 ఉ: 10.30గం.
6.	బొక్కసంపాలెం	ఎ.1.02సెం	రూ.5000/-	తేది20-07-2024 ఉ: 12.00 గం.
7.	తొండమనాడు	ఎ.0.34సెం	రూ.2000/-	తేది:22-07-2024 ఉ: 12.00 గం.
8.	చుక్కలనిడిగల్లు	ఎ.8.55సెం	రూ.40000/-	తేది:22-07-2024 ఉ: 10.30గం.
9.	ఊరందూరు	ఎ.12.63సెం	రూ.50000/-	తేది:23-07-2024 ఉ: 10.30గం.
10	ఊరందూరు	ఎ.3.73సెం.	రూ.20000/-	తేది:23-07-2024 ఉ: 10.30గం.
11	గుంటక్రిందపల్లి	ఎ.0.30సెం	రూ.2000/-	తేది:23-07-2024 ఉ: 12.00గం.
12	ఆర్.అనంతపురం (బియస్.కండ్రిగ మం)	ఎ.3.73ఎం	రూ.15000/-	తేది:24-07-2024 ఉ: 10.30గం.
13	సి.ఆర్.ఎస్.కండ్రిగ (తొట్టంబేడు మం)	ఎ.1.30సెం	రూ.5000/-	తేది:24-07-2024 మ: 3.00గం.
14	జింగిళిపాలెం	ఎ.0.59సెం.	రూ.5000/-	తేది:25-07-2024 ఉ: 10.30గం.
15	పాతగుంట	ఎ.3.72సెం	రూ.15000/-	తేది:25-07-2024 మ: 3.00గం.
16	కాపుగున్నేరి గ్రామం	ఎ.2.29సెం ఎ.0.96సెం ఎ.0.49సెం	రూ.10000/- రూ. 5000/- రూ. 2500/-	తేది:26-07-2024 ఉ: 10.30గం.
17	అరవకొత్తూరు గ్రామం	ఎ.0.79సెం	రూ. 2000/-	తేది:26-07-2024 మ: 3.00గం.
18	ఉగ్గుముడి గ్రామం	ఎ.3.89సెం	రూ.10000/-	తేది:27-07-2024 ఉ: 10.30గం.

పైన తెల్పిన విధముగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన వ్యవసాయ భూములకు లీజు హక్కు కల్పించుటకు గాను బహిరంగ వేలము నిర్వహించబడును. ఇతర వివరములకు ఈ దిగువ ఫోన్ నెంబర్లును సంప్రదించి తెలుసుకోగలరు. సెల్: 7013014433/9866456141/9581774914/9491000640

సం/- యస్.వి.నాగేశ్వర రావు, కార్యనిర్వహణాధికారి



కమనీయం వెంకటేశ్వరస్వామి కళ్యాణం



భాకరాపేట, జూన్ 30: చిన్నగొట్టిగల్లు మండలం లెక్కలవారిపల్లెలో ఆదివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, నిత్యకైంకర్యాలు చేశాక ఉత్సవ విగ్రహాలకు వైభవంగా వేదమంత్రోచ్చారణ మధ్య కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు. అన్నదానం చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్య పరిరక్షణ



రైతులకు పట్టలు, డ్రమ్ములు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాని

భాకరాపేట, జూన్ 30: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చినగొట్టిగల్లు మండలం ముందరపల్లిలో ఆదివారం ఆయన రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్లాస్టిక్ డ్రమ్ములు, టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. పేద ఎస్సీ, ఎస్టీ రైతులకు టార్పాలిన్ పట్టలను ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రగిరి

ప్రజలకు పరిశుద్ధ జలాలు

●ఎమ్మెల్యే పులివర్తి నాని



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

భాకరాపేట, జూన్ 30: ప్రజలకు పరిశుద్ధ తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని చెప్పారు. భాకరాపేటలో ఆయన ఆదివారం వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాటర్ ప్లాంటు ద్వారా ఐదు రూపాయలకే క్యాన్ నీరు అందిస్తామన్నారు. అంతకుముందు ఆయన చిన్నగొట్టిగల్లులోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఎమ్మెల్యేకి ప్రజలు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఆలయంలో పురోహితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. లెక్కలవారిపల్లెలో కూడా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బెల్లంకొండ మురళీ, శివకుమార్, మదనమోహన, కొట్టె సుజాత, చిట్టెమ్మ, వైఎస్-ఎంపీపీ సునీతా దామోదరం, ఎంపీటీసీ విజయ కుమారి, మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, గురుమూర్తి, ప్రభాకర, వెంకటరత్నం, లోకనాథం, మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటేరులో పింఛన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

తిరుచానూరు: తిరుపతి రూరల్ మండలం ఓటేరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం ఉదయం 6గంటలకు ప్రారంభించనున్నారు. తొలిరోజే వందశాతం పూర్తి చేయాలని, ఒకటీ అరా మిగిలితే మరుసటిరోజు తప్పకుండా అందజేయాలని సిబ్బందికి ఒక ప్రకటనలో సూచించారు. పింఛనుదారులు కూడా ఇళ్ల వద్దనే అందుబాటులో ఉండాలని కోరారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.83 కోట్లు

తిరుమల, జూన్30(ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.83 కోట్లు లభించింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శనివారం పరకామణి లెక్కింపులు నిర్వహించింది. 80,404 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 35,825 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు.



విజయదశ రాజపక్సే



జితిన్ ప్రసాద - జస్టిస్ వైద్యనాథన్



ప్రియా ఆనంద్

శ్రీవారిసేవలో ప్రముఖులు

తిరుమల, జూన్30(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.కేంద్రమంత్రి జితిన్ ప్రసాద, శ్రీలంక మంత్రి విజయదశ రాజపక్సే వేకువజాము సుప్రభాతసేవలో దర్శించుకోగా, ఉదయం వీఐపీ బ్రేక్‌లో మేఘాలయ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ వైద్యనాథన్, టీడీపీ ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీలు గురుమూర్తి, అప్పలనాయుడు, సినీనటి ప్రియా ఆనంద్ దర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

పోలవరం, అమరావతికి విజయనగరం ఎంపీ తొలి జీతం



శ్రీవారి ఆలయం ముందు కలిశెట్టి అప్పలనాయుడు

తిరుమల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): తన మొదటి నెల జీతం అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం కోసం ఇవ్వాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు నిర్ణయించుకున్నారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన స్వామి సన్నిధిలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తన తొలి జీతాన్ని సీఎం చంద్రబాబుకు అందించనున్నారు. రాష్ట్రానికి రెండు కళ్లుగా ఉన్న రాజధాని, పోలవరం నిర్మాణానికి సీఎం పూనుకున్నారని, ఆయనకు అండగా ఉండేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల్లో ఉంటున్న ఎన్ఆర్ఐలు సైతం తమ వంతుగా విరాళాలు ఇచ్చి మద్దతుగా నిలవాలని అప్పలనాయుడు ఒక ప్రకటనలో కోరారు. ఈనాడు సంస్థ అధినేత రామోజీరావు తనకు ఆదర్శమన్నారు. పోలవరం, రాజధాని అమరావతి రెండు ప్రాజెక్టులు అభివృద్ధి చెందాలని, ఏపీని ప్రగతిపథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబుకు ఆశీస్సులు ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రెడ్డి, సుధాయాదవ్ తదితరులు

శిలాఫలకాల తొలగింపులో టీడీపీ నేతల ప్రమేయం లేదు

తిరుపతి (జీవకోన), జూన్ 30: చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో శిలాఫలకాల తొలగింపులో తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రమేయం లేదని తిరుపతి రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి నియోజకవర్గంలో పర్యటిస్తూ శిలాఫలకాల తొలగింపుపై ఇష్టానుసారం మాట్లాడటం సబబు కాదన్నారు. చెవిరెడ్డి కావాలనే గ్రామాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తుడా నిధులను ఇష్టానుసారం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆయన వ్యవహార తీరుతోనే వైసీపీ శ్రేణులంతా నానీ గెలుపునకు సహకరించారని చెప్పారు. బడి సుధాయాదవ్ మాట్లాడుతూ చెవిరెడ్డి ఎక్కడా ప్రోటోకాల్ పాటించలేదని, కేవలం తన కుటుంబసభ్యుల పేరుతోనే శిలాఫలకాలు వేయించుకున్నారన్నారు. తుమ్మలగుంట క్రికెట్ మైదానం తిరిగి చెరువుగా మారుతుందని చెప్పారు. ప్రజలకు స్వీట్లు, గడియారాలు, ఆనందయ్య మందులు ఇచ్చి మభ్యపెట్టినా, వారంతా టీడీపీ వైపే నిలిచారని పేర్కొన్నారు. ఈశ్వరయ్య, దొడ్ల కరుణాకర్‌రెడ్డి, గోపి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంకాళ పరమేశ్వరికి పట్టువస్త్రాల సమర్పణ



అమ్మవారికి పట్టువస్త్రాలు తెస్తున్న భానుప్రకాష్

రామచంద్రాపురం, జూన్ 30: వెంకట్రాపురం అంకాళ పరమేశ్వరి ఉత్సవాల్లో భాగంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదివారం పట్టువస్త్రాలు సమర్పించారు. వెంకట్రామపురం ఆయన స్వగ్రామం. గ్రామస్థులు మేళతాళాల నడుమ భానుప్రకాష్‌కు ఘనస్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారిగా గ్రామానికి చేరుకోవడంతో పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు, వెంకటపతి, దినేష్, ధనంజయయాదవ్, సంజీవి, లోకేష్ పాల్గొన్నారు.

నేడు తిరుమలలో పింఛన్ల పంపిణీ

తిరుమల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని బాలాజీనగర్‌లో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుమల అధ్యక్షుడు రాజుయాదవ్ ఆధర్వంలో తిరుమల స్థానికులకు ఫించన్లు అందజేయనున్నారు. స్థానిక కమ్యూనిటీ హాలులో ఉదయం 10 గంటలకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హులైనవారందరికి పించన్లు ఇవ్వనున్నారు.

విద్యార్థి భవితలో ఉపాధ్యాయుడు కీలకం



వెంకటస్వామిని సన్మానిస్తున్న సుధారెడ్డి

పాకాల, జూన్ 30: భవిష్యత్ తరాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి అన్నారు. కొండేపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటస్వామి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జడ్పీటీసీ నంగా పద్మజరెడ్డి, ఎంఈవో బాబ్జీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమితో కలసి ప్రజా సమస్యల పరిష్కారం

●బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు



చంద్రగిరి, జూన్ 30: బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమిలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు అన్నారు. ఆదివారం చంద్రగిరిలోని ఓ హోటల్‌లో నియోజకవర్గ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మునిగంగిరెడ్డి అధ్యక్షతన బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాటకొండ విశ్వనాథం, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటముని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యంయాదవ్, పుష్పలత, హరినాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీదర్‌బాబు, దొరస్వామి, నాయకులు బ్రహ్మం, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మలబార్‌లో 'నువ' కలెక్షన్

తిరుపతి అర్బన్, జూన్ 30: స్థానిక టౌన్‌క్లబ్ అభిముఖంగా ఉన్న మలబార్ షోరూంలో నూతనంగా 'నువ' డైమండ్ కలెక్షన్‌ను వినియోగదారుల సమక్షంలో ఆదివారం ఆవిష్కరించారు. షోరూం ఇంచార్జ్ రిజేష్ మాట్లాడుతూ నువ పేరుతో సరికొత్త వజ్రాభరణాల సేకరణను మార్కెట్లోకి తీసుకువచ్చామన్నారు. పెద్దలను, ప్రత్యేక డిజైన్లతో అందుబాటులో ఉన్నాయన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

వంట మనిషి కావలెను
తిరుపతి పి.కె.లే అవుట్ అశోక అపార్ట్‌మెంట్‌లో వంట మనిషి (మహిళ) వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరములకు : 98667 26232
AJT - 187423

TAX CONSULTANTS
File Income Tax Returns, GST, Company Registration, ROC Fillings, Website Design, Business Registration, Vehicle Insurance, Digital Marketing at Low Prices, Call or Whatsapp 7207446677
AJT - 187457

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్కింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః 7382114647
AJA- 189265

ప్లాట్లు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్, కనుపర్తిపాడు, బుజబుజనెల్లూరు, వైపాడు రోడ్ ఏరియాలోని ప్లాట్లు కొనబడును. సం.ప్ర. సెల్: 93464 48054, 79812 46665
AJR-193520

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి









డబుల్ డెక్కర్ డబ్బులు అభినయ్‌రెడ్డి నుంచి వసూలు చేయాలి

● టీడీపీ, జనసేన శ్రేణుల డిమాండ్



డబుల్ డెక్కర్ బస్సును పరిశీలిస్తున్న టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు

తిరుపతి, జూన్30(ఆంధ్రజ్యోతి): తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లో గత ప్రభుత్వ అవినీతికి కనిపించే సాక్ష్యం షెడ్డుకు చేరిన డబుల్ డెక్కర్ బస్సేనని టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ అన్నారు. 'పడకేసిన డబుల్ డెక్కర్' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులతో కలసి ఆయన బస్సును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలు పన్నుల రూపంలో కట్టిన నిధుల నుంచి దాదాపు రూ.2.5కోట్లు వెచ్చించి ఆమోదయోగ్యంకాని బస్సును కొనుగోలు చేయడం బాధాకరమన్నారు. అభినయ్‌రెడ్డి అనుచరుడి కోసమే రూ.కోటి అధనంగా వెచ్చించి కొనుగోలు చేశారని ఆరోపించారు. ప్రజాధనం దుర్వినియోగం కావడానికి కారణమైన మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి నుంచి రూ.2.5కోట్లు తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు ఊట్ల సురేంద్ర నాయుడు, ఆర్సీ శ్రీనివాసులు, నరేష్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, ధోని, రవిరెడ్డి, ధనంజయ, లోకేష్ యాదవ్, అయ్యప్ప, భీమా పాల్గొన్నారు.

పలువురు ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ



మస్తాన్‌ను సన్మానిస్తున్న డిపో మేనేజర్, సిబ్బంది

తిరుపతి(ఆర్టీసీ), జూన్ 30: ప్రజారవాణాధికారి, తిరుమల, తిరుపతి, అలిపిరి, మంగళం, సీటీఎస్‌ల లో విధులు నిర్వహించే పలువురు ఆర్టీసీ ఉద్యోగులు ఆదివారం పదవీ విరమణ చేశారు. తిరుపతి డిపో నుంచి మస్తాన్, రమేష్, కె.ఎం.ఎ్ ఎ.నాయుడు(డ్రైవర్లు), పుష్పలత, పి.డి.రెడ్డి(కండక్టర్లు), జనార్ధన్(కంట్రోలర్), మంగళం డిపో నుంచి జె.ప్రకాష్, ఆనంద్, రామయ్య(కండక్టర్లు), రాజేంద్ర, మురళీ(డ్రైవర్లు), అలిపిరి డిపో నుంచి హరికృష్ణ(గ్యారేజ్ సెక్షన్ లీడింగ్ హ్యాండ్), భాస్కర్‌మొదలి(కంట్రోలర్), తిరుమల నుంచి డి.ఎన్.రెడ్డి(డిప్యూటీమెకానిక్), కె.వి.గోపాల్, టి.మునిరాజ(కండక్టర్లు), జె.సుబ్రహ్మణ్యం(ట్రాఫిక్ సూపరింటెండెంట్), డీపీటీవో కార్యాలయంలో నలుగురు మొత్తం 21మంది ఉద్యోగ విరమణ చేశారు. తిరుపతి డిపో గ్యారేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రైవర్ మస్తాన్‌ను డీఎం బాలాజీ సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. అసిస్టెంట్ మేనేజర్ వేణు, చల్లా చంద్రయ్య, అర్జునయ్య, రెడ్డెప్ప నాయుడు, నరసింహులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా డిపో మేనేజర్ల ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించి అభినందించారు.

'రాజకీయ నేతల అండతో మా స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారు'

తిరుపతి (జీవకోన),జూన్30: తిరుమల బైపాస్ రోడ్డులో ఉన్న తమ స్థలాన్ని రాజకీయ నేతల అండతో కొందరు కాజేయాలని చూస్తున్నారని బాధితులు జయరామిరెడ్డి, బండి వెంకటసుబ్బమ్మ ఆరోపించారు. ఆదివారం వారు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 1991లో ఈ స్థలంపై తమకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఇచ్చిందని, పోలీసు ప్రొటెక్షన్ కూడా కల్పించిందని గుర్తు చేశారు.అయితే గోపీకృష్ణారెడ్డి అనే వ్యక్తి రాజకీయ నేతల అండతో తమ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నాలుగు దశాబ్ధాలుగా కట్టిన ఇంటి పన్నులు, కుళాయి పన్నుల రసీదులు ఉన్నాయని చెప్పారు. అధికారులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడే పింఛన్ల పండగ

● లబ్ధిదారులకు ఇంటి వద్దే పంపిణీ
● ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 30: జిల్లా వ్యాప్తంగా సోమవారం పింఛన్ల పండగ మొదలు కానుంది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దే ఉదయం ఆరు గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు అవ్వాతాతలకు రూ.3వేలుగా ఉన్న పింఛనును ఈనెల నుంచి రూ.వెయ్యి పెంచి రూ.4వేల చొప్పున ఇవ్వనున్నారు. అలాగే ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి బకాయిలు రూ.3వేలను కలిపి అందజేస్తారు. అంటే సోమవారం నాడు ఒక్కొక్కరికి రూ.7వేలను ఇస్తారు. కాగా, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల కింద జిల్లాలో 2,69,162 మంది లబ్ధిదారులకు రూ.182.33కోట్లు మంజూరైంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.81 కోట్లు పంపిణీ చేసేవారు. కూటమి ప్రభుత్వం పెంపు నిర్ణయంతో వంద కోట్లకు పైగా అదనంగా చెల్లించనున్నారు. ఈ సొమ్మును శనివారమే అధికారులు డ్రా చేశారు. ఇక ఒక్కో ఉద్యోగికి.. పింఛన్ల పంపిణీకి 50 ఇళ్లు కేటాయించారు. ఈ పింఛన్ల పండగలో టీడీపీ శ్రేణులు కూడా భాగస్వాములు కానున్నాయి. అనివార్య కారణాలతో ఎవరైనా మిగిలి ఉంటే రెండో రోజైన మంగళవారం పింఛను సొమ్ము అందజేస్తామని ఇన్‌చార్జ్ కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు.

నగరంలో 19,397 మందికి రూ13.33కోట్ల పంపిణీ



పింఛన్ పండుగకు ముస్తాబైన నగరం

తిరుపతి, జూన్30(ఆంధ్రజ్యోతి): పింఛన్ల పండుగకు తిరుపతిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. రూ.7వేలు చొప్పున సామాజిక భద్రత పింఛన్లను కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అందించనుంది. నగరంలోని సచివాలయ సిబ్బంది ఆయా పరిధిలోని లబ్ధిదారులకు ఇళ్ల వద్దే అందజేయనున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా మాజీ ఛైర్మన్లు ఎన్వీ ప్రసాద్, నరసింహ యాదవ్‌లతో పాటు పలువురు కూటమి నేతలు నగరంలోని పలు డివిజన్లలో ఉదయం 5.30గంటలకే పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తొలుత 35వ డివిజన్ భవానినగర్లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు. డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. నగరంలో 19,397 మంది లబ్ధిదారులకు రూ.13,33,46,000 నగదును అందించనున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారు. రూ.4వేలు పింఛను ఇస్తామని చెప్పిన ఆయన ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి బకాయిలు మొత్తం కలిపి జూలై 1న ప్రతి పింఛనుదారుడికి రూ.7వేలు అందేలా చర్యలు తీసుకున్నారు.



డీజీపీకి సన్మానం

తిరుపతి అర్బన్, జూన్ 30: డీజీపీ ద్వారక తిరుమలరావును మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్య, ఏపీ ఫారెస్టు డెవలప్మెంట్ మాజీ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి అభినందించారు.

పదవీ విరమణ సత్కారం



తిరుపతిలోని తెలుగుగంగ ప్రాజెక్టు డిజైన్స్‌క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ ఎ.వెంకట్రామయ్య పదవీ విరమణ సందర్భంగా ఆదివారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీఈ కె.హరినారాయణరెడ్డి, ఎస్ఈలు బీవీ రమణారెడ్డి, ఎంవీ రమణారెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ప్రొఫెసర్లు సి.మురళి, భానోద్యరెడ్డి, విశ్రాంత ఎస్ఈ కె.లక్ష్మిరెడ్డి, ఎంఆర్‌సీ రెడ్డి, సహచరులు తదితరులు పాల్గొన్నారు. - తిరుపతి (విద్య)

ఎర్రజెండా నీడన నా అనుభవాలు పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణలో పాల్గొన్న నేతలు తదితరులు

తిరుపతి (కల్చరల్), జూన్ 30: ప్రముఖ వామపక్ష నాయకుడు ఏవీ వర్మ రచించిన ఎర్రజెండా నీడన నా అనుభవాలు పుస్తకావిష్కరణ సభ ఆదివారం స్థానిక యశోదానగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం హాలులో జరిగింది. పుస్తకాన్ని రాజ్యసభ మాజీ సభ్యుడు పెనుమల్లి మధు ఆవిష్కరించారు. కాగా తపాలా శాఖలో విధినిర్వహణ చేస్తూ అనేక సామాజిక సమస్యలను ప్రజా పోరాటాల ద్వారా పాలక వర్గాల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించడంలో ఏవీ వర్మ సాగించిన పోరాటం, వామపక్ష అభిమానిగా ఆయన నిబద్దత, కృషి, ఉమ్మడి జిల్లాలో వామపక్షపార్టీ భావజాలం వ్యాప్తిలో పాత్రను వక్తలు ప్రస్తుతించారు. డబ్బు, సంపద లేకపోయినా ప్రజలకోసం జీవించడం ఎలాగో వర్మ ఆచరించి చూపారని, పుస్తకంలో అటువంటి అనేక అనుభవాలను ఆయన పేర్కొన్నారని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు ఆలూరి రాఘవ పుస్తక సమీక్ష చేశారు. ముఖ్యఅతిథులుగా సీఐటీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, అంజయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, ప్రముఖ వైద్యులు డాక్టర్ మునస్వామి, గుంటూరు జిల్లా వామపక్ష నేత నిమ్మగడ్డ నాగేశ్వరరావు, కందారపు మురళి తదితరులు వేదికపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, ఓవి. రమణ, తోట వెంకటేశ్వర్లు, టెంకాయల దామోదరం, వామపక్షపార్టీల సభ్యులు, రచయిత వర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ ఈవోగా ఎన్‌వీఎస్ఎన్ మూర్తి



శ్రీకాళహస్తి, జూన్ 30: శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవోగా తిరుపతి దేవదాయశాఖ ఆర్‌జేసీగా పనిచేస్తున్న ఎన్‌వీఎస్ఎన్ మూర్తి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ వేదపండితులు ఆశీర్వదించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న ఎస్వీ నాగేశ్వరరావు ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏకాంబరం, మల్లికార్జునప్రసాద్, సతీష్‌మాలిక్, నాగభూషణంయాదవ్, హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

తిరుపతి అర్బన్, జూన్ 30: తిరుపతి నెహ్రూనగర్‌లో గల నాగాలమ్మ దేవాలయం వద్ద ఎస్ఆర్ హాస్పిటల్, నాగాలమ్మ దేవాలయం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భగా సుమారు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ సంధ్యారాణి, మేనేజర్ సుమన్, నాగాలమ్మ దేవాలయం ధర్మకర్త పొనగంటి భాస్కర్, సభ్యులు ఉషా, ఒంటేల రాజ గోపాల్ రాయల్, గంధం బాబు, రమేష్ యాదవ్, కార్పొరేటర్ భర్త కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.











ప్రతి ఎకరాకు 'గంగ' నీరు: కురుగొండ్ల



సభలో మాట్లాడుతున్న కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, జూన్ 30: మండలంలోని చిలమనూరు సహా చుట్టు పక్కల ప్రతి ఎకరాకు తెలుగంగ నీరు అందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు నాయుడుపేట - వెంకటగిరి రోడ్డు మార్గంలో గొల్లగుంట వద్ద ఎం.గురువేంద్ర ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేల్చి, మహిళల మంగళహారతులతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కురుగొండ్ల మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పనిచేసే వ్యక్తి సీఎం చంద్రబాబు అని కొనియాడారు. చిలమనూరు సమీపంలోని ఎస్సీ కాలనీలో ఇళ్లపై వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగలను దారి మళ్లించేలా చర్యలు చేపడుతామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. కేంద్ర రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలు ఉండడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీహరి, క్లస్టర్ ఇన్‌చార్జి రాయి సత్యంనాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు, డి.రాజగోపాల్ నాయుడు, డి.ప్రభాకర్ నాయుడు, పి.రాజేశ్వరావు సహా జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చిలమనూరులో కొలువై ఉన్న ఎల్లమ్మదేవత కు పొంగళ్ల కార్యక్రమంలో కురుగొండ్ల పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కార్మికుల సంక్షేమంతోపాటు భద్రత అవసరం

ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ



తాళం అందుకుంటున్న విజయశ్రీ

నాయుడుపేట, జూన్ 30: ప్రైవేట్ రవాణా రంగంలో ఉన్న డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమంతోపాటు వారి కుటుంబ భద్రత ఎంతో అవసరమని ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలో ఆదివారం శ్రీ బాలాజీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.సత్యం అధ్యక్షతన ఎమ్మెల్యే విజయశ్రీని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రవాణా రంగంలో ఉన్న కార్మికులకు ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇక తమ వద్ద పని చేసే కార్మికుల కుటుంబ భద్రత కోసం యజమాన్యం వారికి ఇన్సూరెన్స్ కల్పించాలని సూచించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ కోసం నెల్లూరు ఎంజీ బ్రదర్స్ ఈడీ రాఘవేంద్ర, మహీంద్ర - 300 వాహన తాళాన్ని ఎమ్మెల్యే విజయశ్రీకి తాళం అందజేశారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... లారీ ఓనర్స్ అసోసియేషన్ ఐకమత్యంగా ఉండాలని, తద్వారా యజమానులు, కార్మికులు అభివృద్ధి చెందుతారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ... సీరియల్ ప్రకారం లారీలను పంపిస్తే అందరికీ మంచి జరుగుతుందన్నారు.సీడీసీ మాజీ చైర్మన్ కట్టా సుధాకర్‌రెడ్డి, చెంగాళమ్మ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు బాల చంద్రారెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రామచంద్ర నాయుడు, అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరెడ్డి, ఉపాధ్యక్షుడు హంసా రాము తదితరులు పాల్గొన్నారు.

కక్షలు, సాధింపులు ఉండవు: విజయశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

ఓజిలి, జూన్ 29 : గాడితప్పిన పాలనను పట్టాలెక్కించే అజెండాగా పని చేస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఓజిలి మండలం చిల్లమానుచేనులో ఎమ్మెల్యే విజయశ్రీ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... తప్పుచేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. అనంతం చిల్లమానుచేను ఎస్టీ కాలనీలో ఎన్నికల ప్రచారం సమయంలో స్థానికులకు ఇచ్చిన హామీ మేరకు గున్నం సేవా ట్రస్ట్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకుడు గున్నం మధురెడ్డి ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలను విజయశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, జనసేన నాయకుడు ప్రవీణ్ కుమార్, టీడీపీ మండల కన్వీనరు గుజ్జలపూడి విజయకు మార్‌నాయుడు, అధికార ప్రతినిధి టి.సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డి, కె.గోపాల్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో బీసీలకు పెద్దపీట

కోట, జూన్ 30: తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు ప్రాధాన్యం ఇస్తారని అందుకు పలు నిదర్శనలు ఉన్నాయని ఆ పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కందల బాలకృష్ణయాదవ్, కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి టి.సురేష్‌బాబు అన్నారు. కోట పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... రాజ్యాంగపరంగా బీసీల హక్కులు, చట్టాలను అమలు చేసింది సీఎం చంద్రబాబే అన్నారు. అంతేకాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసయాదవ్‌ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం కూడా ఇందులో భాగమేనన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలకు సముచితస్థానం కల్పిస్తారని అది టీడీపీకే సాధ్యమన్నారు.

ఏపీటీఎఫ్ సభలను విజయవంతం చేయండి



పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు, జూన్ 30: ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అక్టోబర్‌లో విజయనగరంలో నిర్వహించనున్న మహాసభలను విజయవంతం చేయాలని ఫెడరేషన్ నాయకులు హృదయరాజు, చిరంజీవి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగం అభివృద్ధి కోసం ఏపీటీఎఫ్ అలుపెరుగని పోరాటాలను సాగిస్తుందన్నారు. జీవో 117ను రద్దు చేయాలని, అంతర్‌జిల్లాల బదిలీలు చేపట్టాలని, 12వ వేతన సవరణ కమిటీ అమలు చేయాలని కోరారు.బాబు,జైపాల్‌రెడ్డి,శివకుమార్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

డబుల్ డెక్కర్ డబ్బులు అభినయ్‌రెడ్డి నుంచి వసూలు చేయాలి

టీడీపీ, జనసేన శ్రేణుల డిమాండ్



డబుల్ డెక్కర్ బస్సును పరిశీలిస్తున్న టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు

తిరుపతి, జూన్30(ఆంధ్రజ్యోతి): తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లో గత ప్రభుత్వ అవినీతికి కనిపించే సాక్ష్యం షెడ్డుకు చేరిన డబుల్ డెక్కర్ బస్సేనని టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ అన్నారు. 'పడకేసిన డబుల్ డెక్కర్' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులతో కలసి ఆయన బస్సును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలు పన్నుల రూపంలో కట్టిన నిధుల నుంచి దాదాపు రూ.2.5కోట్లు వెచ్చించి ఆమోదయోగ్యంకాని బస్సును కొనుగోలు చేయడం బాధాకరమన్నారు. అభినయ్‌రెడ్డి అనుచరుడి కోసమే రూ.కోటి అధనంగా వెచ్చించి కొనుగోలు చేశారని ఆరోపించారు. ప్రజాధనం దుర్వినియోగం కావడానికి కారణమైన మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి నుంచి రూ.2.5కోట్లు తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు ఊట్ల సురేంద్ర నాయుడు, ఆర్సీ శ్రీనివాసులు, నరేష్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, ధోని, రవిరెడ్డి, ధనంజయ, లోకేష్ యాదవ్, అయ్యప్ప, భీమా తదితరులు పాల్గొన్నారు.

నెర్రి కాలువ ఆధునికీకరణ పనులు జరిగేనా?

కొత్త ప్రభుత్వం రావడంతో కోటి ఆశలతో రైతుల ఎదురుచూపులు



పిచ్చిమొక్కలతో నిండిన నెర్రికాలువ

సూళ్లూరుపేట, జూన్ 30: నెర్రికాలువ ఆధునికీకరణ పనులు రెండేళ్ల కిందట పడకేశాయి. సూళ్లూరుపేట నియోజకవర్గంలో తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లోని సుమారు 20 వేల ఎకరాలకు పైగా నెర్రికాలువ ద్వారా సాగునీరు అందుతోంది. కాలువ ఆధునికీకరణకు గత ప్రభుత్వం రూ.27 కోట్లు మంజూరు చేసింది. 2019లో అప్పటి జల వనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ చేతుల మీదుగా సూళ్లూరుపేటలో పనులకు భూమి పూజ చేశారు. కాలువ పూడికతీతతోపాటూ రెండు వైపులా లైనింగ్ చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు దొరవారిసత్రం మండలంలో రెండు కిలోమీటర్లు, సూళ్లూరుపేట మండలంలో అర కిలో మీటరు మేర పనులు జరిగాయి. అయితే సాఫీగా వస్తుందని ఆశించిన రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. 2023 చివరి నాటికి ఈ పనులు పూర్తి కావాల్సి ఉండగా బిల్లులందక కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. దీనిపై తాము నష్టపోతున్నామని పలుసార్లు రైతులు సంబంధిత అధికారులు, నాయకులకు విన్నవించుకున్నా పట్టించుకున్న నాథుడు లేడు.





కోతకు గురైన కాంక్రీట్ గోడ - సూళ్లూరు వద్ద కట్టలు దెబ్బతిన్న కాలువ

కొత్త ప్రభుత్వం.. కోటి ఆశలు..

కూటమి ప్రభుత్వం కొలువు దీరడంతో అటకెక్కిన నెర్రికాలువ ఆధునికీకరణ పనులు జరుగుతాయని కోటి ఆశలతో రైతులు ఎదురు చూస్తున్నారు. కేవీబీపురం మండలం నుంచి వచ్చే కాళంగి నదికి దొరవారిసత్రం మండలంలోని తనియాలి సమీపాన కొన్నేళ్ల కిందట ఆనకట్ట నిర్మించారు. ఇక్కడ నుంచి దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల్లోని పొలాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో అప్పట్లోనే 17.5 కిలోమీటర్ల మేర నెర్రికాలువను ఏర్పాటు చేశారు. ఈ కాలువ ద్వారా మూడు మండలాల్లో 20 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందడమే కాకుండా సూళ్లూరుపేట పట్టణానికి తాగునీరందించే సమ్మర్ స్టోరేజ్ పథకానికి కూడా నెర్రి కాలువే ఆధారం. సాగు, తాగునీటికి ఆధారమైన నెర్రికాలువలో పూడిక పేరుకుపోయింది. పలుచోట్ల కాలువల కట్టసైతం దెబ్బతినింది. సూళ్లూరుపేట ప్రాంతంలో ఈ కాలువలో మురుగు కలుస్తోంది.

ఎక్కడ వేసిన గొంగడి...

సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో దాదాపు 17 నెలలుగా పనులు ఎక్కడవేసిన గొంగడి... అక్కడే అన్న చందగా మారాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో రైతుల్లో మంచి ఆశలు చిగురించాయి. వచ్చేది వ్యవసాయ సీజన్ కావడంతో కాలువ ఆధునికీకరణ పనులు ప్రారంభిస్తే మూడు మండలాల్లో సాగునీటికి ఇబ్బందులుండవు. ఇటీవల జరిగిన అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే విజయశ్రీ కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా సాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు జరిగేలా చొరవ తీసుకుంటామని తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించండి: పాశిం



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

గూడూరు, జూన్ 30: విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఏ.ఏ.రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ స్పోర్ట్స్ మీట్‌ను క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాశిం మాట్లాడుతూ గూడూరు పట్టణం క్రీడలకు పుట్టినిల్లన్నారు. ఈ స్టేడియం నుంచి పలు క్రీడల్లో ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి గూడూరుకు మంచి పేరు తెచ్చారన్నారు. 35 ఏళ్లగా అల్లూరు ఆదిశేషారెడ్డి స్పోర్ట్స్ మీట్‌ను యేటా నిర్వహిస్తూ క్రీడాకారులను రోటరీ క్లబ్ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా మానసికోల్లాసం పెరుగుతుందన్నారు. స్టేడియం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. శనివారం జరిగిన టీ-20 వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంతో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ టీం ఇండియా క్రికెట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జట్టు సత్తాచాటి ప్రపంచకప్‌ను గెలుచుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జనార్దన రెడ్డి, ఎ.గోపాల్‌రెడ్డి, జానకి రామిరెడ్డి, మునిగిరీష్, దశరథరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.భాస్కర్‌రెడ్డి, రాంప్రసాద్, రామకృష్ణస్వరూప్, శ్రీధర్‌రెడ్డి, జి.జి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటివద్దకే పింఛన్.. ఎన్నికల సమయంలో తమ పార్టీ అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు సోమవారం నుంచి లబ్ధిదారులకు ఇంటి వద్దకే పింఛను అందిస్తామని ఎమ్మెల్యే పాశిం తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు జూలైతోపాటు ఏప్రిల్ నెల నుంచి పెంచి పెన్షన్‌ను మొత్తం కలిపి రూ. 7వేలు సచివాలయం సిబ్బంది అందిస్తారన్నారు. కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి పింఛను పంపిణీలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.

నిమ్మ ధరలు ధమాల్



గూడూరు అర్బన్, జూన్ 30: ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు గూడూరు నిమ్మ రైతులను ముంచేశాయి. గూడూరు మార్కెట్‌లో నిమ్మకాయలు ఆదివారం కిలో రూ.20 నుంచి రూ.30 వరకు పలికాయి. ఈ ఏడాదిలోనే ఈ ధరలు అతి తక్కువ కావడం గమనార్హం. ఇక్కడినుంచి ఎక్కువగా ఢిల్లీకే నిమ్మకాయలు ఎగుమతి అవుతాయి. కొద్దిరోజులుగా దేశ రాజధానిలో వర్షాలు పోటెత్తడంతో అక్కడి నిమ్మ మార్కెట్ స్తంభించింది. మిగతా ఉత్తరాది ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తుండడంతో ఒక్కసారిగా ధరలు కుప్పకూలాయి. తక్కువ నాణ్యతతోపాటు ఒకమాదిరిగా ఉన్న కాయలు కూడా అమ్ముడు పోలేదు. రోజంతా కష్టపడి కాయలు కోసుకొచ్చిన రైతులు, వందలాది రూపాయలు కూలీలకు ఖర్చు చేసి కాయలు పోగేసుకుని మార్కెట్‌కు వచ్చిన వారికి ఆదివారం నాటి ధరలు తీవ్ర నిరాశను మిగిల్చాయి. కూలి ఖర్చులు కూడా రాకపోవడంతో రైతులు నైరాశ్యంలో మునిగిపోయారు. కొత్తగా కొలువుతీరిన ప్రభుత్వమైనా నిమ్మకు గిట్టుబాటు ధరలపై దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

ముక్కంటి ఆలయ ఈవోగా ఎన్‌వీఎస్‌ఎన్ మూర్తి



శ్రీకాళహస్తి, జూన్ 30: శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవోగా తిరుపతి దేవదాయశాఖ ఆర్‌జేసీగా పనిచేస్తున్న ఎన్‌వీఎస్‌ఎన్ మూర్తి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ వేదపండితులు ఆశీర్వదించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న ఎస్వీ నాగేశ్వరరావు ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏకాంబరం, మల్లికార్జునప్రసాద్, సతీష్‌మాలిక్, నాగభూషణంయాదవ్, హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటితో పేటవాసుల అవస్థలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు



మున్సిపల్ కొళాయిలో వస్తున్న కలుషిత నీరు

నాయుడుపేట, జూన్ 30: పట్టణంలోని ఎల్ఏసాగరంలో కొంతకాలంగా మున్సిపల్ కొళాయిల నుంచి కలుషిత నీరు సరఫరా అవుతోంది. నీరు నురుగుతోపాటు దుర్గంధం వెదజల్లుతోంది. పట్టణంలో కొంత కాలంగా గ్యాస్ పైపులైన్ కోసం తవ్వకాలు జరుపుతుండడంతో పలు ప్రాంతాల్లో తాగునీటి పైపు లైన్లు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న తాగునీటి పైపు లైన్ వద్ద మురుగు నీటి కాలువలు ఉండటంతో ఆ మురుగు పైపులైన్ ద్వారా సరఫరా అవుతుంది. దాంతో ప్రజలు మున్సిపాలిటీ నీటిని తాగడానికి, వంటలకు వినియోగించుకోలేక క్యాన్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. ఆ నీటితో స్నానం చేస్తే దురద వస్తోందంటున్నారు. కలుషిత నీటి సరఫరాపై మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ జనార్ధన రెడ్డి మాట్లాడుతూ... తాగునీటి సరఫరా మోటర్లు కాలిపోవడంతో మరమ్మతులు చేస్తున్నా మన్నారు. అలాగే దెబ్బతిన్న పైపు లైన్లను సరి చేస్తున్నామన్నారు. మూడు రోజుల్లో స్వచ్ఛమైన నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైంది



సుబ్రహ్మణ్యం దంపతులకు సన్మానం

వెంకటగిరి, జూన్ 30: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం పదవీ విరమణ పొందిన సోమసానిగుంట ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం పి. సుబ్రహ్మణ్యంను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతూ... సుబ్రహ్మణ్యం ఎక్కువ కాలం వెంకటగిరి, డక్కిలి మండలాల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారన్నారు. ఎంతకాలం పనిచేశామన్నది ముఖ్యంకాదని చేసినంత కాలం ఏం మేలు చేశామన్నది ముఖ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడుతూ... టీచర్ సుబ్రహ్మణ్యంను శత్రువులు కూడా అభిమానిస్తారని చెప్పారు. రిషితారెడ్డి, పి.రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, బి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోటమ్మ గ్రామోత్సవం



కోట, జూన్ 30: కోట గ్రామదేవత కోటమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు పట్టణంలో ఊరేగారు. అమ్మవారు ఊరేగుతున్న సమయంలో భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కోట చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పొట్టేళ్లు, మేకపోతులను బలి ఇచ్చి పొంగళ్లు పెట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, తెలంగాణా ఎమ్మెల్యే జె.అనిరుధ్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎమ్మెల్యే పరామర్శ



కోట, జూన్ 30 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పలువురిని పరామర్శించారు. విద్యానగర్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న ఎంపీటీసీ మాజీ సభ్యుడు బాలసుబ్రహ్మణ్యంను పరామర్శించారు. అదే విధంగా వంజివాకలో అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించి భరోసా ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు ఎం.సర్వోత్తమరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, మాజీ ఎంపీపీ పవన్‌కుమార్, మస్తాన్‌బాషా, డి.సురేష్, టి.సురేష్‌బాబు తదితరులున్నారు.

నేడే పింఛన్ల పండగ

- లబ్ధిదారులకు ఇంటి వద్దే పంపిణీ
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 30: జిల్లావ్యాప్తంగా సోమవారం పింఛన్ల పండగ మొదలు కానుంది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దే ఉదయం ఆరు గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు అవ్వా తాతలకు రూ.3వేలుగా ఉన్న పింఛనును ఈనెల నుంచి రూ.వెయ్యి పెంచి రూ.4వేల చొప్పున ఇవ్వనున్నారు. అలాగే ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి బకాయిలు రూ.3వేలను కలిపి అందజేస్తారు. అంటే సోమవారం నాడు ఒక్కొక్కరికి రూ.7వేలను ఇస్తారు. కాగా, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల కింద జిల్లాలో 2,69,162 మంది లబ్ధిదారులకు రూ.182.33కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ సొమ్మును శనివారమే అధికారులు డ్రా చేశారు. ఇక ఒక్కో ఉద్యోగికి.. పింఛన్ల పంపిణీకి 50 ఇళ్లు కేటాయించారు. ఈ పింఛన్ల పండగలో టీడీపీ శ్రేణులు కూడా భాగస్వాములు కానున్నాయి. అనివార్య కారణాలతో ఎవరైనా మిగిలి మంగళవారం అందిస్తారు.

4నుంచి ఏపీఈఏపీసెట్ కౌన్సెలింగ్

- నేటి నుంచి ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు
- ఎస్వీ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ద్వారకనాథరెడ్డి వెల్లడి

తిరుపతి(విద్య), జూన్ 30: తిరుపతి కేటీరోడ్డులో ఉన్న ఎస్వీప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఈనెల 4నుంచి ఏపీఈఏపీసెట్ (ఇంజనీరింగ్ స్ట్రీమ్) ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. ఈఏపీసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఈనెల ఒకటవ తేదీ సోమవారం నుంచి ఇదేనెల 7వతేదీ లోపు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో తమ ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన ధ్రువపత్రాలను కళాశాలలోని హెల్ప్‌లైన్ కేంద్రంలో వెరిఫై చేస్తామని, విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా కళాశాలలోని హెల్ప్‌లైన్ కేంద్రంలో సంప్రదించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల 8నుంచి 12వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని, 13న వెబ్ ఆప్షన్లలో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు 16న సీట్ అలాట్‌మెంట్ ఉంటుందని, 19నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. కాగా స్పెషల్ కేటగిరీ(పీహెచ్/ఎన్‌సీసీ/క్యాప్/స్పోర్ట్స్ అండ్ గేమ్స్/ఆంగ్లో ఇండియన్స్/స్కౌట్స్ అండ్ గైడ్స్) అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతోపాటు రెండుసెట్ల జెరాక్స్ కాపీలతో ఈనెల 6నుంచి 10వతేదీలోపు విజయవాడలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకోసం హెచ్‌టీటీపీఎస్://సెట్స్.ఏపీఎస్‌సీహెచ్‌ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని కోరారు.

ప్రపంచకప్ కైవసం యువతకు స్ఫూర్తి దాయకం

- మాజీ ఎంపీ నెలవల

నాయుడుపేట, జూన్ 30: ఎంతో ఆసక్తికరంగా సాగిన టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో భారత జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ టీం కప్పును కైవసం చేసుకోవడం యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో యువత అనేక మానసిక ఒత్తిళ్లకు లోనవుతోందన్నారు. ఒత్తిళ్లను జయించడానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. తెలుగుయువత పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్ తదితరులు ఉన్నారు.

టీడీపీలో దువ్వూరు చేరిక ఖాయమేనా?

నాయుడుపేట/తడ, జూన్ 30: వైసీపీ రాజీనామా చేసిన చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి టీడీపీలో చేరిక ఖాయమేనా అంటూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. బాలచంద్రారెడ్డి శనివారం వైసీపీకి రాజీనామా చేసిన విషయం విదితమే. ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో విభేదించడమే రాజీనామాకు కారణం. అయితే రాజీనామా అనంతరం ఆయన టీడీపీలో చేరుతారంటూ జోరుగా ఊహాగానాలు మొదలయ్యాయి. ఆయనతోపాటు కిలివేటి సంజీవయ్య వ్యతిరేక వర్గ నాయకులంతా దువ్వూరును అనుసరించే ఆస్కారం ఉందంటూ ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం స్థానిక లారీ అసోసియేన్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సన్మాన కార్యక్రమానికి బాల చంద్రారెడ్డితోపాటు వైసీపీ అసమ్మతి నాయకులు కట్టా సుధాకర్‌రెడ్డి, కళత్తూరు రామమోహన్‌రెడ్డి పాల్గొనడం చర్చనీయాంశమైంది. అందుకు తగ్గట్టుగా మరో 3, 4 రోజుల్లో బాల చంద్రా రెడ్డి ఆయన అనుచరులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆ సమావేశంలోనే ఆయన అనుచరులు, వైసీపీ అసమ్మతి నాయకులు టీడీపీలో చేరికపై స్పష్టమైన ప్రకటన చేయనున్నట్లు సమాచారం. టీడీపీ అధిష్ఠానంతో సైతం చర్చలు జరిపినట్లుగా ఈ మేరకు వీరిని పార్టీలో చేర్చుకునేందుకు అధినాయకత్వం సైతం సుముఖంగా ఉన్నట్లు బాల కృష్ణారెడ్డి అనుచరులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీలో చేరిక దాదాపుగా ఖరారైనట్లుగా ప్రచారం సాగుతోంది.

పింఛన్ల పంపిణీ వందశాతం పూర్తి చేయాలి

పెళ్లకూరు, జూన్ 30: మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వంద శాతం పూర్తి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో అన్నపూర్ణరావు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని తాళ్వాయిపాడులో సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీని వంద శాతం పూర్తి చేయాల్సి ఉందన్నారు.

కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోండి

గూడూరు అర్బన్, జూన్ 30: గనుల్లో పనిచేసే కార్మికుల భద్రతకు యజమానులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ అధికారి భూషణ్‌ప్రసాద్‌సింగ్ అన్నారు. ఆదివారం గోగినేనిపురం సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో 50వ నెల్లూరు గనుల భద్రత ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గనుల్లో పనిచేసే కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సీనియర్ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో రఘుపతి పెద్దిరెడ్డి, అప్పలనాయుడు, ద్వారకనాథ రెడ్డి, భరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి తోతాపు మామిడి కిలోకు రూ.24 చెల్లించాలి

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 30: జూలై 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు తోతాపురి మామిడికి కిలో రూ.24 చొప్పున చెల్లించాలని గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలను ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఆరు గుజ్జు పరిశ్రమలు ఉన్నాయని, గతంలో మామిడి ధర రూ.30 ఇవ్వాలని ఆదేశించామని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అందరి అభిప్రాయాల మేరకు రైతులు, పరిశ్రమలను ఒప్పించి రూ.24గా నిర్ణయించామన్నారు. రైతులు నేరుగా గుజ్జు పరిశ్రమలకు తీసుకురావాలని, రైతులు అందరూ ఒకేసారి కోయకుండా దఫాలుగా కోసి తీసుకురావాలన్నారు. ఉద్యానశాఖ, గుజ్జు పరిశ్రమలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మళ్లీ బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించి ధరలు నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

ముక్కంటి ఆలయంలో భక్తుల రద్దీ


ముక్కంటి ఆలయం వద్ద భక్తులు

శ్రీకాళహస్తి, జూన్ 30: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వారాంతపు సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సుమారు 25వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే పెద్దసంఖ్యలో భక్తులు రాహుకేతు పూజలు చేయించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

17న పుస్తకావిష్కరణ

శ్రీకాళహస్తి, జూన్ 30: ఏర్పేడులోని వ్యాసాశ్రమంలో ఈ నెల 17న 'శుష్క వేదాంత తమో భాస్కరం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు సామాజిక సమరసత వేదిక నాయకులు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏర్పేడు వ్యాసాశ్రమ వ్యవస్థాపకుడు సద్గురు మళయాళ స్వామి 1919లో శుష్కవేదాంత తమో భాస్కరం అనే పుస్తకాన్ని రాశారన్నారు. దానిని సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్ తెలుగులోకి సరళమైన భాషలో రాశారని తెలిపారు. ఆ పుస్తకాన్ని ఈనెల 17న వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి ఆవిష్కరిస్తారని తెలిపారు. పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో శ్రీధర్, బాలసుబ్రహ్మణ్యం, సుబ్బరామిరెడ్డి, వీరాస్వామి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సన్మానం


వైద్యాధికారులను సోషల్ సర్వీస్ సభ్యులు

శ్రీకాళహస్తి, జూన్ 30: యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను పురస్కరించుకుని పట్టణంలోని కార్యాలయంలో శ్రీకాళహస్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులను ఆదివారం సన్మానించారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు హేమకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం చేస్తున్న వైద్యులను సత్కరించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. సన్మానం పొందిన వారిలో ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రాహుల్‌రాజ్, గజేంద్రనగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి స్రవంతి, భాస్కపేట పీహెచ్‌సీ వైద్యాధికారి రూపేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముఖేష్, పూజ, నారాయణ, శ్రీనివాసులు, చంద్రకాంత్, కాంగ్రెస్, ప్రదీప్‌కుమార్, మోక్షిత పాల్గొన్నారు.

శ్రీనివాసులు సేవలు ఆదర్శనీయం: ఆదిమూలం

పిచ్చాటూరు, జూన్ 30: పిచ్చాటూరు ఎంపీడీవోగా శ్రీనివాసులు అందించిన ఆదర్శనీయమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీడీవో శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. శ్రీనివాసులు దంపతులను శాలువ, గజమాలతో ఎమ్మెల్యే ఆదిమూలం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39 ఏళ్ల క్రితం ఇదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు నేడు ఇక్కడే ఎంపీడీవోగా పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

శ్రీకాళహస్తి
సత్యవేడు

జేఆర్ఎఫ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఏర్పేడు, జూన్ 30: ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటీలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జేఆర్ఎఫ్)కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐఐటీ కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఎంటెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మోటారు వైరు కోసివేత

రేణిగుంట, జూన్ 30: రేణిగుంట పంచాయతీ జ్యోతినగర్‌లో ప్రజలకు తాగునీరు అందించేందుకు నూతనంగా బోరును వేశారు. కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలోని ఆకతాయిలు మోటారు పంపు వద్ద ఉన్న ఫేజ్ కేరీర్ తరచూ తీసివేస్తున్నారు. ఆదివారం ఉదయం పంచాయతీ సిబ్బంది మోటారు ఆన్ చేసేందుకు వెళ్లగా విద్యుత్ వైరును కోసివేసి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదేవిధంగా ఒడ్డిమిట్ట ప్రాంతంలోనూ మోటారు వైర్లను కోసివేయడంతో తాగునీటి సమస్యలు తలెత్తాయి.

రోడ్డుకు మరమ్మతులు చేయండి


గోతులమయంగా మారిన బజారువీధి

రేణిగుంట, జూన్ 30: రేణిగుంట పట్టణంలో ప్రధాన రహదారి అయిన బజారువీధి గోతులమయంగా మారింది. రైల్వేస్టేషన్‌కు వెళ్లాలంటే ఈ దారిలోనే వెళ్లాల్సి ఉంటుంది. రోడ్డంతా ఎక్కడ చూసినా గోతులు ఏర్పడడంతో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన సిమెంటు రోడ్డు అడుగడుగునా ఛిద్రమైపోయి గుంతలు ఏర్పడంది. దీంతో రోడ్డుపై ప్రయాణం చేయాలంటే తిప్పలు తప్పడంలేదు. పంచాయతీ అధికారులు స్పందించి గుంతలమయమైన బజారువీధి రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు

వరదయ్యపాళెం, జూన్ 30: వరదయ్యపాళెం మండలం ఇందిరానగర్ పంచాయతీ సమీపంలో రహదారి దెబ్బతింది. ప్రజలు అవస్థలు పడుతుండటంతో సమీపంలోని అవంతి పరిశ్రమ ఎండీ వాసుదేవరావు గ్రావెల్ తోలి రోడ్డును బాగు చేయించారు. ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు

ఏర్పేడు, జూన్ 30: ఏర్పేడు పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాళెం శివయ్య తెలిపారు. ఏర్పేడులోని ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంకు, పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మరో ట్యాంకును పారిశుధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు. ఆశా వర్కర్లు లోరా, లత కార్మికలకు తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.

రజక సంఘం అధ్యక్షుడిగా తిరుపాల్


ఎన్నికైన వారిని సన్మానిస్తున్న సభ్యులు

ఏర్పేడు, జూన్ 30: ఏర్పేడు మండల రజక సంఘం అధ్యక్షుడుగా దొడ్డవరం తిరుపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ నాయకుడు రాచేటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆదివారం రజక సంఘం సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా దొడ్డవరం తిరుపాల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కందాడి మునిరాజు, సుబ్రహ్మణ్యం, మస్తాన్, మునికృష్ణయ్య, ప్రకాష్, సురేష్‌బాబు, మహేష్, మణికంఠ, అనసూయమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బుగ్గవీధిలో నాలుగురోడ్ల వారధిపై పొంగిన డ్రైనేజీ - మిర్యాలబాబా వీధిలో రోడ్డుపై మురుగు

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

- రోడ్లపై పారుతున్న మురుగు
- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు

రేణిగుంట, జూన్ 30: రేణిగుంట పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో పంచాయతీ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. నిధులను విచ్చలవిడిగా ఖర్చుచేశారు కానీ పంచాయతీలో ప్రధాన సమస్య అయిన మురుగునీటి కాలువలపై దృష్టి సారించలేదు. 80 ఏళ్ల క్రితం అప్పటి జనాభా ప్రకారం నిర్మించిన చిన్న కాలువలే నేటికీ దిక్కు. ప్రస్తుతం 120 పైచిలుకు వీధులు ఉన్నాయి. అయితే ఒక్కచోట కూడా మురుగు కాలువలు సరిగ్గా లేవు. వర్షం వస్తే రోడ్లపై మురుగునీరు వరదలా పొంగిపొర్లుతోంది. దీనికి తోడు మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో ఆర్టీజీ బస్సులు ఆగే ప్రదేశంలో సైతం కాలువలు స్తంభించిపోయి రోడ్డుపై మురుగు పొంగి పొర్లుతోంది. దుర్వాసనతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కాలువలు నిర్మాణంలో హెచ్చు, తగ్గులు ఉండటంతో మురుగునీరు సాఫీగా సాగక నాలుగు రోడ్ల వారధి వద్ద రోడ్డుపై పారుతోంది. ఏళ్ల తరబడి ఈ సమస్య కొనసాగుతున్నా పరిష్కరించే దిశగా అడుగులు వేయలేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

ఎస్వీ నాగేశ్వరరావుకు సన్మానం


నాగేశ్వరరావును సన్మానిస్తున్న ఈవో ఎస్వీఎస్ఎన్ మూర్తి తదితరులు

శ్రీకాళహస్తి, జూన్ 30: శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవోగా పదవీ విరమణ చేసిన ఎస్వీ నాగేశ్వరరావు దంపతులను ఆదివారం సన్మానించారు. నూతన ఈవోగా నియమితులైన ఎస్వీఎస్ఎన్ మూర్తి ఆయనకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఎస్వీ నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నేడు పింఛన్లు అందజేయనున్న బృందమ్మ

శ్రీకాళహస్తి, జూన్ 30: శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో సోమవారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పాల్గొన్నున్నట్లు టీడీపీ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 8గంటల నుంచి 1, 6, 17, 19, 35 వార్డుల్లో పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు. అదే విధంగా తొట్టంబేడు మండలంలో సింగమాల, బసవయ్యపాళెం, పూడి, తొట్టంబేడు పంచాయతీ ఈదులగుంట, గుండేలిగుంట గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

మొక్కు చెల్లించుకున్న సర్పంచు

కేవీబీపురం, జూన్ 30: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని తిమ్మసముద్రం సర్పంచు దొరబాబునాయుడు స్థానిక గ్రామదేవత రేణుకామాతకు మొక్కుకున్నారు. ఆదివారం దొరబాబు నాయుడు దంప తులు రేణుకామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధికి రూ.50వేలు అందజేశారు.

బాలాజీ ఆస్పత్రిని సందర్శించిన సినీ నటుడు సుమన్

రేణిగుంట, జూన్ 30: రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని శ్రీబాలాజీ మెడికల్ కళాశాల, ఆస్పత్రిని ప్రముఖ సినీనటుడు సుమన్ ఆదివారం సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పేద, మధ్య తరగతి రోగులకు ఇక్కడ అందిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. అనంతరం ఆస్పత్రి సీఈవో పాణిగ్రహి సుమన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ రాకేష్‌కుమార్, జేఈవో నవీన్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్ హెచ్‌ఆర్ డాక్టర్ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


సుమన్‌ను సన్మానిస్తున్న బాలాజీ ఆస్పత్రి సీఈవో తదితరులు

పింఛన్ల పెంపుతో పేదల బతుకుల్లో వెలుగులు

శ్రీకాళహస్తి, జూన్ 30: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంపుదలలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు బతుకుల్లో వెలుగులు నింపారని నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రారంభించనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత పాలకులు అసమర్థత కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లు పెంచినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి పింఛన్లు పంపిణీ చేస్తుండటం హర్షించదగ్గ విషయమని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్యే ఆదిమూలాన్ని సన్మానిస్తున్న అంగన్వాడీలు

పిచ్చాటూరు, జూన్ 30: అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సూపర్‌వైజర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేకూరుస్తారని చెప్పారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంకు కాశీ విశ్వనాథుడి ప్రసాదాలు



శ్రీకాళహస్తి, జూన్ 30: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గాండ్ల తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు కన్నావరం హరిబాబు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు కాశీ విశ్వనాథుడి ప్రసాదాలు, గంగాజలాన్ని అందజేశారు. టీడీపీలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



పుత్తూరు వార్తలు

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ఉదయం 5.30 నుంచే ప్రారంభం

పుత్తూరు అర్బన్, జూన్ 30: సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేసేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. మున్సిపల్ పరిధిలోని 13వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహించే సెక్రటరీలతో పాటు మరో 8మంది మున్సిపల్ ఉద్యోగులు లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లను అందించనున్నారు.

వేకువజామున నుంచే

మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు సచివాలయలకు చెందిన 110 మంది సెక్రటరీలతో పాటు 8 మంది మున్సిపల్ ఉద్యోగులు పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దే అందించనున్నారు. ఉదయం 5.30 గంటలకే పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టనున్నట్లు కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి చెప్పారు.

పెరిగిన పింఛను

మున్సిపల్ పరిధిలోని 27 వార్డుల్లో 5,836 మంది లబ్ధిదారులు ఉండగా రూ.4,05,68,00 లబ్ధి చేకూరనుంది. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు గతంలో ఇస్తున్న రూ.3 వేలు పింఛను ఈ నెల నుంచి రూ.4 వేలుకు పెంచి ఇవ్వనున్నారు. దీంతో పాటు ఏప్రిల్ నుంచి పింఛను పెంపును అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించిన మేరకు రూ.3 వేలు అదనంగా అందనుంది. దీంతో లబ్ధిదారులకు రూ.7 వేలు పింఛనుగా అందించనున్నారు.

పండుగలా జరుపుకుందాం: ఎమ్మెల్యే భాను

పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే పంపిణీ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొనాలని ఆయన సూచించారు. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు గేటు పుత్తూరులోని 7,8 వార్డుల్లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన బీజేవైఎం నాయకులు

పుత్తూరు అర్బన్, జూన్ 30: కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, సమాచారశాఖ సహాయ మంత్రి మురుగన్‌ను బీజేవైఎం నాయకులు ఆదివారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులను దుశ్శాలువ, పూలబొకేతో సత్కరించారు. యువత అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను వినతిపత్రం రూపంలో అందించారు. మంత్రులను కలిసిన వారిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాంధీ, ఉపాధ్యక్షుడు మహేష్, భాను ఉన్నారు.


కేంద్రమంత్రి మురుగన్‌తో బీజేవైఎం నాయకులు

గొంతెండుతున్నా పట్టించుకోరా?

- పైపుల ధ్వంసంతో అందని తాగునీరు
- మూడు వారాలుగా జనం అవస్థలు
- పట్టించుకోని అధికారులు

వడమాలపేట, జూన్ 30: మండల కేంద్రమైన వడమాలపేటలో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. స్థానిక కావలివీధిలో మురుగునీటి కాలువల నిర్మాణం కోసం తుడా నిధులతో గుంతలు తవ్వారు. ఈ క్రమంలో పలు వీధుల్లో తాగునీరు సరఫరా అయ్యే 120 మీటర్ల మేరకు జీఐ పైపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీంతో సుమారు 150 ఇళ్లకు తాగునీటి సరఫరా ఆగిపోయింది. ఇటు తుడా, అటు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రతరమైంది. ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకుని రూ.30 వేలకు పైగా వ్యయం చేసి కావలివీధి, చాకలివీధి, బజారు వీధి, దళితవాడలో ట్యాంకర్లతో తాగునీరు అందించారు. ఈ విషయమై పది రోజుల క్రితం ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితమైంది. అప్పట్లో సంబంధింత అధికారులు హడావుడిగా ధ్వంసమైన పైపులను పరిశీలించారు. అంతే ఆ తరువాత పట్టించుకోలేదు. మరో వైపు నిధుల లేమితో పంచాయతీ అధికారులు తాగునీరు అందించలేక చేతులెత్తేశారు. దీంతో ప్రజలు తాగునీటి కోసం నానాపాట్లు పడుతున్నారు. విధిలేక కొందరు సొంతంగా డబ్బులు ఖర్చుచేసి ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నారు. మూడు వారాలుగా తాగునీటి కోసం అవస్థలు పడుతుంటే పైపులు ధ్వంసం చేసిన కాంట్రాక్టరు గానీ, తుడా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎవరూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకుంటే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.


ప్రైవేటు ట్యాంకరు వద్ద నీళ్లు పట్టుకుంటున్న స్థానికులు

అనాథాశ్రమ వృద్ధులకు అన్నదానం


వృద్ధులకు భోజన పదార్థాలు అందిస్తున్న యాదవ సంఘం నాయకులు

పుత్తూరు అర్బన్, జూన్ 30: పట్టణంలోని కల్యాణపురం వద్ద ఉన్న అనాధశ్రమ వృద్ధులకు స్థానిక యాదవ సంఘం ఆధ్వరంలో ఆదివారం అన్నదానం చేశారు. నగరి ఎమ్మెల్యేగా గాలి భానుప్రకాష్ గెలుపును పురస్కరించుకుని వృద్ధులకు తమ వంతు చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, సోమశేఖర్ యాదవ్, ఈశ్వర్‌యాదవ్, లక్ష్మీపతి యాదవ్, మునస్వామి యాదవ్, గోవిందరాజు యాదవ్ పాల్గొన్నారు.

వైభవంగా చండీయాగం

పుత్తూరు టౌన్, జూన్ 30: పుత్తూరు మండల పరిధిలోని తడుకు గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా గ్రామదేవత తడికాలమ్మ ఆలయంలో చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. గంగమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ చేశారు.


చండీయాగం నిర్వహిస్తున్న అర్చకులు

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

వంట మనిషి కావలెను
తిరుపతి పి.కె.లే అవుట్ అశోక అపార్ట్‌మెంట్‌లో వంట మనిషి (మహిళ) వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరములకు : 98667 26232
AJT - 187423

TAX CONSULTANTS
File Income Tax Returns, GST, Company Registration, ROC Fillings, Website Design, Business Registration, Vehicle Insurance, Digital Marketing at Low Prices, Call or Whatsapp 7207446677
AJT - 187457

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిలైవ్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 189265

ప్లాట్లు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్, కనుపర్తిపాడు, బుజబుజనెల్లూరు, మైపాడు రోడ్ ఏరియాలోని ప్లాట్లు కొనబడును. సం.ప్ర. సెల్: 93464 48054, 79812 46665
AJR-193520

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రోడ్లపైనే వాహనాల పార్కింగ్

- తిరుమలలో భక్తులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని పోలీసులు






తిరుమల సీఆర్వో వద్ద- బస్టాండ్ వద్ద - ఎంబీసీ వద్ద - మఠాల రోడ్డులో రోడ్లపైనే నిలిచి ఉన్న వాహనాలు

తిరుమల, జూన్ 30(ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రశాంతమైన వాతావరణంతో భక్తులను ఆధ్యాత్మిక చింతనవైపు నడిపించేలా ఉండే తిరుమల ప్రస్తుతం చికాకు కలిగించేలా మారిపోతోంది. చెవులు పగిలిపోయే హారన్ల మోత.. వాహనాల రద్దీతో తిరుమల గందరగోళంగా దర్శనమిస్తోంది. పాదచారులకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై, రద్దీ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేస్తున్నప్పటికీ కొంతమంది ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవకపోవడం గమనార్హం. దీంతో శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులు తీవ్ర అగచాట్లు పడుతున్నారు. తిరుమలలో చాలా ప్రాంతాల్లో పార్కింగ్ ప్రదేశాలు ఉన్నప్పటికీ అక్కడకు వాహనాలను తరలించడంలో ట్రాఫిక్ సిబ్బంది విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సరైన సమాచారం ఇచ్చేవారెవ్వరూ లేకపోవడంతో కార్లలో వచ్చే భక్తులు లేపాక్షి, సీఆర్వో, రాంభగీచ, షాపింగ్ కాంప్లెక్స్, బస్టాండ్, ఎంబీసీ, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట(మఠాల ప్రాంతం), నందకం, అన్నప్రసాద భవనం వంటి ప్రాంతాల్లోని ప్రధాన రహదారులపైనే పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారు. ట్యాక్సీ నడిపేవారు కూడా ఇష్టానుసారం రోడ్లపైనే పార్కింగ్ చేస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ఫలితంగా పాదచారులతో పాటు ఇతర వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణ సక్రమంగా లేని క్రమంలోనే ఇలాంటి పరిస్థితి తలెత్తుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుమలను 'నో హారన్' జోన్‌గా ప్రకటించామంటూ గతంలో పోలీస్ శాఖ ప్రకటన చేసినప్పటికీ అమలుకు మాత్రం నోచుకోలేదు. దీంతో పెరిగిపోయిన వాహనాల రద్దీ, హారన్ల మోతతో పాటు వాహనాల నుంచి వెలువడే కాలుష్యంతో తిరుమలలో నిత్యం గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. ఇకనైనా రద్దీకి అనుగుణంగా సరిపడా ట్రాఫిక్ సిబ్బందిని నియమించడం, తిరుమలకు వచ్చే కార్లను ప్రధాన రోడ్లపై కాకుండా పార్కింగ్ ప్రదేశాలకు తరలించడం, నో హారన్ జోన్‌ను అమలుచేయడంతో పాటు అలిపిరిలోనే భక్తులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే సమస్యను తగ్గించవచ్చని భక్తులు అభిప్రాయపడుతున్నారు.



నందకం వద్ద రోడ్డపైనే నిలిచి ఉన్న వాహనాలు

నేటి నుంచి తిరుపతి-కాట్పాడి మెము రైళ్ల రద్దు

పెరంబూర్, జూన్ 30: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్‌లోని పలు మార్గాల్లో మరమ్మతుల కారణంగా జూలై ఒకటి నుంచి 31 వరకు పలు మెము రైళ్లు రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

- తిరుపతి నుంచి ఉదయం 6.50 గంటలకు బయలుదేరే తిరుపతి - కాట్పాడి మెము స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (నెం 07659), రాత్రి 9.15 గంటలకు కాట్పాడి నుంచి బయలుదేరే కాట్పాడి - తిరుపతి మెము స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (నెం.07582) నెలరోజులు రద్దవుతాయి.

ఇదే విధంగా కాట్పాడి నుంచి ఉదయం 9.30 గంటలకు బయలుదేరే కాట్పాడి - జోలార్‌పేట మెము స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (నెం.06417), మధ్యాహ్నం 12.45 గంటలకు జోలార్‌పేట నుంచి బయలుదేరే జోలార్‌పేట - కాట్పాడి మెము ఎక్స్‌ప్రెస్ (06418) రైలు నెల రోజులు రద్దు చేశారు.

పాక్షిక రద్దు...

తిరుపతి నుంచి మధ్యాహ్నం 1.40 గంటలకు బయలుదేరే తిరుపతి - విల్లుపురం ఎక్స్‌ప్రెస్ రైలు (నెం.16853) తిరుపతి - కాట్పాడి మధ్య జూలై ఒకటి నుంచి నెలరోజులపాటు పాక్షికంగా రద్దు చేస్తున్నారు. అలాగే విల్లుపురం నుంచి ఉదయం 5.35 గంటలకు బయలుదేరే విల్లుపురం - తిరుపతి ఎక్స్‌ప్రెస్ (నెం.16854) కాట్పాడి - తిరుపతి మధ్య నెలరోజులు పాక్షికంగా రద్దు చేస్తున్నారు.

ఘనంగా సీఏ దినోత్సవం



సీఏ రన్‌ని నిర్వహిస్తున్న చార్టెర్డ్ అకౌంటెంట్లు

తిరుపతి రూరల్, జూన్ 30: తిరుపతిలోని చార్టెర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ (ఎస్ఐఆర్‌సీ) కార్యాలయంలో ఆదివారం అఖిల భారత చార్టెర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు వికసిత్‌భారత్-2047లో భాగంగా నగరంలో బాలాజీకాలనీ సర్కిల్ నుంచి ఎస్వీయూ మెయిన్‌గేట్ మీదుగా ఈసీఏ ఇండియా రన్(సీఏ2కి.మీ)ను నిర్వహించారు. తిరుపతిశాఖ అధ్యక్షుడు జి.రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌సీ మాజీ అధ్యక్షుడు ఫల్గుణకుమార్, ఉపాధ్యక్షుడు బీవీ మధుసూదనబాబు, కార్యదర్శి సింహాద్రి నాయుడు, కోశాధికారి బాలజి కామిశెట్టి, కమిటీసభ్యులు, సీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతిని కలసిన మధుసూదన్



తిరుపతి (ఉపాధ్యాయ నగర్), జూన్ 30: హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును తిరుపతికి చెందిన బీజేపీ నాయకుడు జల్లి మధుసూదన్ మర్యాదపూర్వకంగా కలసి శ్రీవారి ప్రసాదం అందజేశారు. అలాగే మిజోరం గవర్నరు కంభంపాటి హరిబాబుని కలసి ఆయన నుంచి మహానేత ప్రస్థానం పుస్తకాన్ని అందుకున్నట్లు పేర్కొన్నారు.

తిరుపతి రచయితలకు విశాలాక్షి పురస్కారాలు



పురస్కారం అందుకుంటున్న రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం

తిరుపతి (కల్చరల్), జూన్ 30: తిరుపతి నగరానికి చెందిన పలువురు రచయితలకు నెల్లూరు నగరంలో ఆదివారం సాహితీ పురస్కారాలను అందజేశారు. విశాలాక్షి మాసపత్రిక 15వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించాన సభలో తిరుపతికి చెందిన కథా రచయిత పేరూరు బాలసుబ్రహ్మణ్యం, ఆడిగోపుల వెంకటరత్నం, ఆకుల మల్లేశ్వరరావు, సురేంద్ర రొద్దలను నిర్వాహకులు సత్కరించారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ సవరమ్మ, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ, వేంపల్లి గంగాధర్, ప్రసిద్ధ రచయిత్రి శీలా సుభద్రాదేవి, పాతూరి అన్నపూర్ణ, ఎమ్వీ రామిరెడ్డి, ఈతకోట సుబ్బారావు, పలమనేరు బాలాజీ, గంగవరపు సునీత తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబరాలు



స్వీట్లు పంచుతున్న దృశ్యం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), జూన్ 30: వెస్టిండీస్ వేదికగా శనివారం రాత్రి జరిగిన టి-20 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌లో ఇండియా గెలుపొంది విశ్వవిజేతగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిగాయి. స్థానిక ప్రధాన తపాల కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి భారత్ మాతాకే జై నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సవిత, సుబ్రహ్మణ్యంరెడ్డి, సుబ్రహ్మణ్యంయాదవ్, దీపక్‌యాదవ్, గణేష్, రవిప్రసాద్, కళావతి, గురునాథ నాయుడు, రమేష్‌శెట్టి, చెంగల్‌రాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు నీటి అనుసంధానంపై నివేదిక

- ఎమ్మెల్యే పులివర్తి నాని



టీడీపీ శ్రేణులతో నాని

ఎర్రావారిపాలెం, జూన్ 30: చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఆదివారం ఆయన మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల వరకే రాజకీయాలని, తర్వాత పూర్తిగా అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే శేషాచల అడవుల్లోని వర్షపు జలాలను ఎర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాల చెరువులకు అనుసంధానం చేసే ప్రయత్నాన్ని ప్రారంభించామన్నారు. దీనిపై నివేదిక తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరామన్నారు. బొడ్డువాండ్లపల్లెలో నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు రఘునాథ, కార్యదర్శి మహేష్, జిల్లా కార్యదర్శి మధుసూదన్, సురేంద్రబాబు, ప్రకాష్, జైపాల్ రెడ్డి, శివరామిరెడ్డి, శంకర్ రెడ్డి, హరిశ్చంద్ర, మురళి, కొమ్మిక లక్ష్మీదేవి, సుధాకర్ నాయక్ దేవి పాల్గొన్నారు.

పెన్షన్ పెంపుపై హర్షం


ఎర్రావారిపాలెం, జూన్ 30: పెన్షన్ పెంపుపై డప్పు కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. వివిధ ప్రచార కార్యక్రమాల్లో పాత్ర పోషించే డప్పు కళాకారుల, చర్మం కారుల శ్రమను గుర్తించి నాడు చంద్రబాబు రూ.3వేల పెన్షన్ చేశారన్నారు. తాజాగా ఎన్టీఆర్ భరోసా కింద ఆ మొత్తాన్ని రూ.4వేలకు పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో డప్పు కళాకారుల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, గతంలో మాదిరిగా డప్పు డ్రెస్సు, గజ్జెలు ఇప్పించాలని కోరారు.

నేటినుంచి 'తోతాపురి' కిలోకు రూ.24 చెల్లించాలి

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 30: తోతాపురి మామిడికి ఈనెల ఒకటి నుంచి 3వ తేదీ వరకు కిలో రూ.24 చొప్పున చెల్లించాలని గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలను ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఆరు గుజ్జు పరిశ్రమలున్నాయని, గతంలో మామిడి ధర రూ.30 ఇవ్వాలని ఆదేశించామని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అందరి అభిప్రాయాల మేరకు రైతులు, పరిశ్రమలను ఒప్పించి రూ.24గా నిర్ణయించామన్నారు. రైతులు నేరుగా గుజ్జు పరిశ్రమలకు తీసుకురావాలని, రైతులు అందరూ ఒకేసారి కోయకుండా దఫాలుగా కోసి తీసుకురావాలన్నారు. ఉద్యానశాఖ, గుజ్జు పరిశ్రమలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మళ్లీ బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించి ధరలు నిర్ణయిస్తామని తెలిపారు.

కళలను ప్రోత్సహించాలి

ముగిసిన నందమూరి శత జయంతి వేడుకలు





ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొన్న కళాకారులు

తిరుపతి (కల్చరల్), జూన్ 30: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వంటి నటుడు, రాజకీయ నేత ఇక ముందు రారని, ఆయన సమాజానికి చేసిన సేవలు కలకాలం గుర్తు ఉంటాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. పరిషత్తు ద్వారా పలు కళాపోటీలు నిర్వహిస్తున్న కోనేటి సుబ్బరాజు వంటి వారికి అండగా ఉండాలని, కళాకారులను ప్రోత్సహించాలనీ వక్తలు అభిప్రాయపడ్డారు. తిరుపతికి చెందిన సుబ్బరాజు నాట్యకళాపరిషత్ ఆధ్వర్యంలో శని, ఆదివారం రెండు రోజులు నందమూరి శత జయంతి ఉత్సవాలను స్థానిక మహతి కళాక్షేత్రంలో నిర్వహించింది. ఆదివారం రాత్రి జరిగిన ముగింపు సభలో బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి, మబ్బు దేవనారాయణరెడ్డి, మట్లా పురుషోత్తం, రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, మల్లారపు నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెండు రోజులుగా నిర్వహించిన ఏకపాత్ర పోటీల విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. పోటీల నిర్వాహకుడు, రంగస్థల నటుడు కోనేటి సుబ్బరాజును సాటి కళాకారులు సత్కరించారు. చివరగా రాత్రి 8 గంటలకు యువభేరి థియేటర్ విజయవాడ వారు ప్రదర్శించిన బూడిద సాంఘిక నాటిక (రచన, అక్కల తామేశ్వరయ్య, దర్శకత్వం వడ్డాది సత్యనారాయణ) ప్రేక్షకులను అలరించింది.

అమ్మే నా తొలి గురువు

- ఆమె ఆశీస్సులతోనే ఈ స్థాయికి
- తల్లి రిటైర్‌మెంట్ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ భావోద్వేగం



పదవీ విరమణ పొందిన జయభారతిని సన్మానిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర, చిత్రంలో అన్నమయ్య కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 30: అమ్మే నా తొలి గురువు.. నేను బుడిబుడి నడకలు వేసే సమయంలో నా వేలు పట్టుకుని పాఠశాలకు తీసుకెళ్లింది.. ఈ రోజు నేను ఓ ఐఏఎస్ అధికారిగా మీముందు ఉన్నానంటే ఆమె ఆశీస్సులతోనే ఈ స్థాయికి ఎదిగానని తన తల్లి జయభారతి పదవీ విరమణ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ భావోద్వేగానికి గురయ్యారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సంస్థ చిత్తూరు జిల్లా సమన్వయకర్త జయభారతి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కుమారుడు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేడు ఉన్నత స్థాయిలో కలెక్టర్‌గా ఉన్నానంటే అందుకు తన తల్లే కారణమని, నేను చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని, నాకు విద్య చెప్పిన ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవడం సంతోషకరమన్నారు. ఈ ప్రభుత్వంలో నేను కలెక్టర్‌గా.. తల్లి జయభారతి ఉద్యోగంచేస్తూ పదవీ విరమణ పొందడం ఆనందంగా ఉందన్నారు. చిన్న వయసు నుంచి తల్లిదండ్రుల క్రమశిక్షణ చూసి విజయం ఎలా పొందాలి.. ఎలా సాధించాలి అనేది నేర్చుకున్నానని.. నా ప్రతి అడుగు విజయం వెనుక తల్లి జయభారతి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. తిరుపతి ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ గురుకుల పాఠశాల సంస్థ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త జయభారతి సేవలు ఎనలేనివన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరై ఆమెను ఘనంగా సన్మానించారు.

వైభవంగా వకుళమాత ఆలయ వార్షికోత్సవం




హోమం నిర్వహిస్తున్న అర్చకులు, అమ్మవారికి బంగారుపూత కవచాలను అందచేస్తున్న దాతలు

తిరుపతి రూరల్, జూన్ 30: తిరుపతి రూరల్ మండలం పాత కాల్వ, పేరూరుబండ వద్ద ఉన్న వకుళమాత ఆలయంలో ఆదివారం వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమాల, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8గంటలకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షబంధనం, అగ్నిప్రతిష్ఠ, కలశారాధన, మహాశాంతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవర్లకు అష్టోత్తర కలశాభిషేకం జరిగింది. భక్తులు విశేషసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, వీజీవో బాలిరెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● అమ్మవారికి బంగారుపూత కవచాల విరాళం

వకుళమాత అమ్మవారికి పాతకాల్వకు చెందిన భక్తుడు ఉంగరాల సుబ్రహ్మణ్యం బంగారుపూత పూయబడిన రూ.1.24 లక్షల విలువైన కవచాలను విరాళంగా అందించారు.

4నుంచి ఏపీఈఏపీసెట్ కౌన్సెలింగ్

నేటి నుంచి ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ● ఎస్వీ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ద్వారకనాథరెడ్డి వెల్లడి

తిరుపతి(విద్య), జూన్ 30: తిరుపతి కేటీరోడ్డులో ఉన్న ఎస్వీప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఈనెల 4నుంచి ఏపీఈఏపీసెట్ (ఇంజనీరింగ్ స్ట్రీమ్) ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. ఈఏపీసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఈనెల ఒకటవ తేదీ సోమవారం నుంచి ఇదేనెల 7వతేదీలోపు ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో తమ ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన ధ్రువపత్రాలను కళాశాలలోని హెల్ప్‌లైన్ కేంద్రంలో వెరిఫై చేస్తామని, విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా కళాశాలలోని హెల్ప్‌లైన్ కేంద్రంలో సంప్రదించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల 8నుంచి 12వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని, 13న వెబ్ ఆప్షన్లలో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని వివరించారు.

విద్యార్థులకు 16న సీట్ అలాట్‌మెంట్ ఉంటుందని, 19నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. కాగా స్పెషల్ కేటగిరీ(పీహెచ్/ఎన్‌సీసీ/క్యాప్/స్పోర్ట్స్ అండ్ గేమ్స్/ఆంగ్లో ఇండియన్స్/స్కౌట్స్ అండ్ గైడ్స్) అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతోపాటు రెండుసెట్ల జెరాక్స్ కాపీలతో ఈనెల 6నుంచి 10వతేదీలోపు విజయవాడలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకోసం హెచ్‌టీటీపీఎస్://సెట్స్.ఏపీఎస్‌సీహెచ్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని కోరారు.

అమ్మవారి సేవలో పలువురు ప్రముఖులు




కేంద్రమంత్రి జితిన్ ప్రసాద్, మేఘాలయ హైకోర్టు సీజే వైద్యనాథన్

తిరుచానూరు, జూన్ 30: తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని ఆదివారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. కేంద్ర పారిశ్రామిక, ఐటీ శాఖ మంత్రి జితిన్ ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే మేఘాలయ హైకోర్టు చీఫ్ జస్టిస్ వైద్యనాధన్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.

మూలస్థాన ఎల్లమ్మకు సారె



సారె తీసుకువస్తున్న సుధారెడ్డి

చంద్రగిరి, జూన్ 30: రామిరెడ్డిపల్లె పంచాయతీ, కూచువారిపల్లె, నాగయ్యగారిపల్లె గ్రామస్తులు ఆదివారం చంద్రగిరిలోని మూలస్థాన ఎల్లమ్మకు పొంగళ్లు పెట్టారు. టీడీపీ అధికారంలోకి రావడం, చంద్రగిరిలో నాని ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గ్రామస్తులు మొక్కు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి సారె తీసుకొచ్చారు. సుధారెడ్డిని ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టీడీపీ నాయకులు మురళీధర్, నాగరాజనాయుడు, సునీల్, సజ్జా పురుషోత్తం నాయుడు, డాక్టర్ మహేష్, మోహన్, బీజేపీ నాయకులు నరేష్‌కుమార్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి

- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

తిరుమల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గతంలోలా తిరుమలకు వచ్చే తెలంగాణ భక్తులకు దర్శన విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. విభజన హామీల అమలుకోసం రెండు రాష్ట్రాలు కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి ముందుకు రావాలని కోరుతున్నానన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌ను సాదరంగా స్వాగతం పలికామన్నారు. వైసీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారంటూ వస్తున్న వార్తలపై మీడియా ప్రశ్నించగా.. తనకు అలాంటి సమాచారం ఏమీ లేదన్నారు.

నియోజకవర్గంలో తిరగనివ్వరా?: ఎంపీ



ఎంపీ మిథున్‌రెడ్డితో మాట్లాడుతున్న పోలీసులు

తిరుపతి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): తన నియోజకవర్గ పరిధిలోని పుంగనూరులో తిరగనివ్వరా అంటూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రశ్నించారు. తిరుపతిలో ఆదివారం తనను హౌస్ అరెస్టు చేయడంపై ఆయన మాట్లాడారు. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పుంగనూరులో ఎప్పుడూ లేని కొత్త సంస్కృతికి తెరలేపుతున్నారని ఆరోపించారు. జేసీబీలతో పేదల ఇళ్లు కూలదోస్తున్నారు. పుంగనూరుకు ఫ్యాక్షన్ సంస్కృతి పాకిందన్నారు. ఈ గొడవలతో ఎలక్ట్రిక్ బస్సుల యాజమాన్యం సందిగ్ధంలో పడిందన్నారు. తాను బీజేపీలోకి వెళ్తున్నానని బుద్ధిలేని వారు ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ట్రాప్‌లో పడొద్దని చల్లాకు సలహా ఇస్తున్నానని తెలిపారు.

16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

తిరుమల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి ఆలయంలో ఈనెల 16వ తేదీన ఆణివార ఆస్థానం జరగనుంది. ఈఉత్సవం రోజున ఉదయం బంగారు వాకిలి ముందున్న ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో కూడిన మలయప్పస్వామి గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేస్తారు. మరోపీఠంపై విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేస్తారు. తిరుమల పెద్దజీయర్ స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వస్తారు. వీటిలో నాలుగింటిని మూలమూర్తికి అలంకరిస్తారు. మిగిలిన రెండు వస్త్రాలను ఒకటి మలయప్పస్వామికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరిస్తారు. శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు తలకు శ్రీవారిపాద వస్త్రంతో 'పరివట్టం' కట్టుకుని స్వామి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామిని ఆశీర్వదిస్తారు. తర్వాత అర్చకులు పెద్దజీయర్, చిన్నజీయర్ స్వామికి, టీటీడీ తరపున ఈవోకు 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలిస్తారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేశాక ఈతాళపు చెవి గుత్తిని శ్రీవారిపాదాల వద్ద ఉంచుతారు. ఆణివార ఆస్థానం సందర్భంగా సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి శోభాయమానంగా అలంకరించే పుష్పపల్లకీలో కొలువుదీరి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.

నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

- ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్‌శ్రీరంగరాజ్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 30: నీట్ పరీక్ష రద్దు చేయాలని కోరుతూ ఈనెల 4వ తేదీన దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేపట్టనున్నట్టు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్‌శ్రీరంగరాజ్ తెలిపారు. తిరుపతిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ ప్రశ్నపత్రాల లీకేజీపై పార్లమెంటులో చర్చకు బీజేపీ ప్రభుత్వం అనుమతించకపోవడం దుర్మార్గమన్నారు. నీట్ పరీక్షలు రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఈనెల 4వ తేదీన కేజీ నుంచీ పీజీ వరకూ విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తామన్నారు. దీనికి విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. నూతన జాతీయ విద్యా విధానం-2020 రద్దు చేస్తూ అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు తీర్మానం చేయాలని కోరారు. సేవ్ క్యాంపస్ - సేవ్ డెమొక్రసీ నినాదంతో యూనివర్సిటీల పరిరక్షణ కోసం దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని చెప్పారు. జాతీయ కార్యదర్శి శివారెడ్డి, సంఘమిత్ర, కబీర్, అమీన్, మహేష్ కుంజం, ఏపి అధ్యక్షులు జాన్సన్‌బాబు, ఉపాధ్యక్షులు చలపతి పాల్గొన్నారు.

జాతీయ నూతన అధ్యక్షుడిగా విరాజ్ దేవాంగ్



ఏఐఎస్ఎఫ్ జాతీయ నూతన అధ్యక్షుడిగా విరాజ్ దేవాంగ్ ఎన్నికయ్యారు. రెండ్రోజులుగా తిరుపతిలో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో ఈయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహారాష్ట్రకు చెందిన విరాజ్ దేవాంగ్ సుదీర్ఘ కాలంగా ఏఐఎస్ఎఫ్ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

దిక్సూచి
DIKSUCHI

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే

మానవజాతి చరిత్రలో నిప్పు ఉపయోగాలు తెలుసుకోవడం, చక్రం కనుగొనడం వంటివి కీలక పరిణామాలు. వీటి వల్ల మానవజాతికి జరిగిన మేలే ఎక్కువ. అయితే ఇటీవలికాలంలో యావత్ మానవజాతి భవిష్యత్తును మార్చే సామర్థ్యమున్న 'కృత్రిమ మేధ' రూపు దిద్దుకుంటోంది. భవిష్యత్తులో మానవజాతి మనుగడకే సవాలు విసరగల సామర్థ్యాన్ని 'కృత్రిమ మేధ' అందిపుచ్చుకోగలదనే అంచనాలు సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి. అందువల్ల 'కృత్రిమ మేధ'పై మరింత లోతైన పరిశోధనలను, ఆవిష్కరణలను, అనువర్తనాలను కొంతకాలంపాటు నిలిపివేయాలని కోరుతూ గతేడాది యాపిల్ సంస్థ కో-ఫౌండర్ స్టీవ్ వోజ్నియాక్, టెస్లా అండ్ స్పేస్ఎక్స్ అధినేత ఎలన్ మస్క్ వంటి టెక్నాలజీ నిపుణులు దాదాపు వెయ్యిమందికి పైగా బహిరంగ లేఖపై సంతకాలు చేశారు.

కృత్రిమ మేధపై సియోల్ సమావేశం

"మానవుడు పూర్తిగా తన ఆధీనంలో ఉంచుకునేలా కట్టడి సాంకేతికతలను అభివృద్ధి పర్చుకున్నాకే కృత్రిమ మేధ వల్ల ఏర్పడే ప్రమాదాలు ఎదుర్కోగలం. కాబట్టి ప్రయోజనకరంగా తీర్చిదిద్దగలమన్న నమ్మకం కలిగిన తరవాతనే వినియోగంలోకి తీసుకురావాలి. లేకుంటే అది యావత్ మానవ జాతికే ప్రమాదకరంగా పరిణమిస్తుంది' అని ఎలన్ మస్క్, స్టీవ్ వోజ్నియాక్ తదితరులు ముక్తకంఠంతో స్పష్టం చేశారు.

● అయితే ఈ స్వేచ్ఛా వాణిజ్యయుగంలో, పోటీ ప్రపంచంలో కృత్రిమ మేధ పరిశోధనల సంస్థల నుంచి స్వచ్ఛంద అంగీకారం కరువైంది. ఇక కృత్రిమ మేధ కట్టడికి ఏ దేశాలకు ఆ దేశాలు స్వచ్ఛందంగా నియంత్రణ చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. ఈ కోవలో యురోపియన్ యూనియన్ అలాంటి చట్టాన్ని తొలుత పటిష్టంగా ఏర్పరచి అనేక దేశాలకు మార్గదర్శకం అయ్యింది. అయితే కృత్రిమ మేధ వంటి అంతర్జాల సాంకేతికతను అనేక బహుళజాతి సంస్థలు అభివృద్ధి పరుస్తున్నాయి. మార్కెట్ పోటీ, లాభాపేక్ష దృష్ట్యా ఇవి తమ కార్యకలాపాలకు ఒక దేశం అనుకూలంగా లేకుంటే మరో దేశాన్ని ఎంపిక చేసు కుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో దేశాలపరంగా ఆంక్షలు విధించుకున్నా, అంతర్జాల పరంగా అన్ని దేశాలూ అనుసంధానమై ఉన్నా పర్యవసానాలు అందరిపైనా ప్రభావం చూపుతాయి. అందువల్ల దేశాలపరంగా వైయక్తికంగా కృత్రిమ మేధ కట్టడికి చట్టాలు రూపొందించుకోవాలి. ప్రపంచంలోని అన్ని దేశాలూ ఒక కట్టడి వ్యవస్థను ఏర్పర్చుకోవడం, అంతర్జాతీయ చట్టాన్ని తీసుకురావడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ఈ దిశగా సమాలోచనలు చేయడానికి ఇటీవల మే 21 నుంచి మే 22 వరకు రెండురోజులపాటు 'ఏఐ సియోల్ సమ్మిట్' పేరిట బ్రిటన్, దక్షిణ కొరియా సంయుక్త నిర్వహణ భాగస్వామ్యంతో ప్రపంచస్థాయి వర్చువల్, ప్రాదేశిక సదస్సును దక్షిణ కొరియాలోని 'సియోల్' వేదికగా నిర్వహించారు. తొలిరోజు సియోల్ సమ్మిట్‌లో దేశాధినేతలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మరుసటి రోజు వివిధ దేశాల డిజిటల్ సాంకేతిక శాఖల మంత్రులు, అధికారులు పాల్గొన్న 'ఏఐ గ్లోబల్ ఫోరం' సమావేశం నిర్వహించారు.



● నిజానికి ఈ సియోల్ సమావేశం 2023 నవంబరులో బ్రిటన్‌లోని బ్లెచ్‌లీ పార్క్‌లో జరిగిన తొలి ప్రపంచస్థాయి 'ఏఐ సేఫ్టీ సమ్మిట్'కు కొనసాగింపు. అప్పటి ఈ సమావేశంలో బ్రిటన్, అమెరికా, ఇటలీ దేశాధినేతలతోపాటు ఎలన్‌మస్క్ వంటి టెక్ దిగ్గజాలు, పౌరసమాజ ప్రతినిధులు, పరిశోధకులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు. కృత్రిమ మేధ పరమైన సవాళ్లు, భద్రతా చర్యలపై చర్చించారు. భారత్‌తో సహా 28 దేశాలు, యురోపియన్ యూనియన్ 'బ్లెచ్‌లీ ఉడ్ డిక్లరేషన్'పై సంతకాలు చేశాయి. ఈ తీర్మానం ప్రకారం 'బాధ్యతాయుతమైన, భద్రతతో కూడిన కృత్రిమ మేధ' కోసం అంతర్జాతీయ సహకారం పెంపొందించే దిశగా కృషి చేయడానికి అంగీకరించాయి. అంతేకాకుండా ఈ సమావేశాన్ని తరచూ (ఆరు నెలలకు ఒకసారి) నిర్వహించాలని నిర్ణయించారు.

సియోల్ సమావేశం ఎజెండా

బ్లెచ్‌లీ ఉడ్ సమావేశ ప్రధాన ఎజెండా అయిన కృత్రిమ మేధ 'భద్రత'కు కొనసాగింపుగా, నవకల్పన, సమ్మిళిత్వాలను చేర్చారు.

సియోల్ సమావేశం - ముఖ్యాంశాలు

- తొలిరోజు దేశాధినేతల సమావేశంలో కృత్రిమ మేధ ద్వారా ఎదురయ్యే ప్రమాదాలు, దాని ద్వారా సాధించగల అనేక ప్రయోజనాలపై చర్చించారు. అంతేకాక కొందరు కృత్రిమమేధ అభివృద్ధి సంస్థల ప్రతినిధులు పాల్గొని తాము బ్లెచ్‌లీ ఉడ్ తీర్మానానికి అనుగుణంగా తీసుకున్న భద్రత చర్యల గురించి వివరించారు.
- భవిష్యత్తులో ప్రపంచం కొద్దిమంది లేదా కొన్ని సాంకేతిక ప్రోగ్రామ్‌ల చేతిలోకి వెళ్లే ప్రమాదాన్ని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ కృత్రిమ మేధకు కాపలాదారుగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పేర్కొన్నారు.
- గూగుల్, మెటా, ఓపెన్ ఏఐ వంటి కృత్రిమ మేధ అభివృద్ధి అగ్రశ్రేణి సంస్థలు తమ ఏఐ సిస్టమ్‌లను సురక్షితంగా ఉంచుతామని, ప్రజలకు వీటి గురించిన లాభనష్టాలను తెలియచేయడంలో పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశాయి. తాము అభివృద్ధి చేసే నూతన విధానాల ద్వారా ఎదురయ్యే సవాళ్లు పరిష్కరించలేనివిగా కనిపించిన పక్షంలో వాటిని వినియోగంలోకి తీసుకురాకుండా నిలిపివేస్తామని స్వచ్ఛందంగా ఈ సమావేశంలో వాగ్దానం చేశాయి.
- దీనికి కొనసాగింపు సమావేశాన్ని 2025లో ఫ్రాన్స్‌లో 'ఏఐ యాక్షన్ సమ్మిట్' నిర్వహించనున్నారు. దీనిలో భద్రతతోపాటు టాలెంట్(ప్రతిభ), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(మౌలిక సదుపాయాలు), యూజెస్(ఉపయోగాలు), ఇన్వెస్ట్‌మెంట్(పెట్టుబడి), గవర్నెన్స్(పాలన) అనే మరో ఐదింటిని చర్చించాలని నిర్ణయించారు.
- మొత్తానికి సియోల్ సమావేశంలో కృత్రిమ మేధతో ఎదురవనున్న సవాళ్లపైనే చర్చ కేంద్రీకృతం కాకుండా సురక్షితంగా వినియోగించుకోవడానికి సరికొత్త ఆవిష్కరణల ఆవశ్యకతపై కూడా దృష్టి సారించారు.
- అయితే సియోల్ సదస్సు గురించి పెద్దగా ప్రచారం జరగకపోవడం, కొద్ది మంది దేశాధినేతలే ఇందులో పాల్గొనడం, కొత్త దేశాలేవీ పెద్దగా ఆసక్తి చూపకపోవడం, ప్రభావవంతమైన నిర్ణయాలు వెలువడకపోవడం, కృత్రిమ మేధ కట్టడిపరంగా ఎలాంటి కదలిక లేకపోవడం వంటి అంశాలపరంగా ఈ సదస్సు తీవ్ర విమర్శలకు గురవుతోంది.
- ఈ రంగంలో నవకల్పనలకు పోటీపడుతున్న అనేక అగ్రగామి టెక్ సంస్థలు, స్టార్టప్‌లు సౌలభ్యాలతోపాటు అనేక సవాళ్లను విసురుతున్నాయి. ఇప్పటికే గోప్యత, ఎంపిక స్వేచ్ఛ, నైతికతల పరంగా పెను సవాళ్లు ఎదురవుతున్నాయి. భవిష్యత్తులో ఉద్యోగావకాశాలను కొల్లగొట్టడమే కాక మానవాళిపై కృత్రిమమేధ ఆధిపత్యం సాధించగలదని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.
- మానవ ప్రమేయం ఉన్న రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధను నియంత్రించినప్పుడే మానవాళి గమనం కూడా సురక్షితంగా సాగిపోతుంది.



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

దిశలు - దూరాలు

ఏపీపీఎస్సీ/ ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
రీజనింగ్




పార్ట్-1

1. ఉదయం సూర్యుని వైపుగా అనుపమ్ నడకకు (వాకింగ్) బయలుదేరాడు. కొంత సమయం తరవాత ఎడమవైపునకు, తదుపరి మరల ఎడమవైపునకు, ఆ తదుపరి కుడివైపునకు చివరగా మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే ఇప్పుడు అనుపమ్ ఏ దిశలో నడుస్తున్నాడు?

ఎ) తూర్పు బి) పడమర సి) ఉత్తరం డి) దక్షిణం

సమాధానం: (బి)


వివరణ: ఉదయం సూర్యుని వైపుగా అంటే తూర్పు దిక్కునకు నడకను ప్రారంభించాడని అర్థం.



పై రేఖాచిత్రాన్ని బట్టి చివరగా ఎడమ వైపునకు '←' గుర్తు చూపిస్తున్నది. ఈ చాప్టర్‌లోని మెయిన్ డయాగ్రమ్‌లోని బేసిక్ పాయింట్ పరిశీలిస్తే ఎడమవైపునకు అంటే పడమర అని అర్థం. కాబట్టి ఇప్పుడు అనుపమ్ చివరగా పడమర వైపునకు నడుస్తున్నాడని తెలుస్తోంది.

సమాధానం పడమర.

షార్ట్‌కట్: ఉదయం సూర్యుని వైపుగా అంటే తూర్పు దిక్కునకు నడకను ప్రారంభించాడు.



ఒక కుడి, ఒక ఎడమ క్యాన్సిల్ అవుతుంది. ఇప్పుడు తూర్పు నుంచి 2 ఎడమలు అంటే తూర్పునకు ఎడమ ఉత్తరం, తదుపరి ఉత్తరానికి ఎడమ పడమర. కాబట్టి సమాధానం పడమర.


గమనిక: ఏ దిశ నుంచి అయినా 2 ఎడమలు లేదా 2 కుడి అంటే పాజిటివ్ దిశ అవుతుంది.

2. A పడమరకు 6 కి॥మీ॥ నడిచి తరవాత కుడివైపునకు 3 కి॥మీ॥ నడిచాడు. తరవాత మరల కుడివైపునకు 6 కి॥మీ॥ నడిచిన అతను బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఉన్నాడు?

ఎ) 9 కి॥మీ॥ బి) 3 కి॥మీ॥
సి) 15 కి॥మీ॥ డి) 6 కి॥మీ॥

సమాధానం: (బి)

వివరణ :-




పై రేఖాచిత్రాన్ని, బట్టి A బయలుదేరిన స్థానం నుంచి 3 కి॥మీ॥ దూరంలో ఉన్నాడని తెలుస్తోంది.

3. తూర్పు వాయువ్యం అయింది వాయువ్యం దక్షిణం అయింది అనుకుంటే పడమర ఏమవుతుంది?

ఎ) ఈశాన్యం బి) ఆగ్నేయం సి) నైరుతి డి) ఏదీకాదు

సమాధానం: (బి)

వివరణ: తూర్పు, వాయువ్యం అయింది అంటే తూర్పు నుంచి 3 భాగాలు($3x45=135^0$) గడియారపు అపసవ్యదిశలో తిరిగాయని అర్థం. వాయువ్యం, దక్షిణం అయింది అంటే వాయువ్యం నుంచి దక్షిణానికి అంటే 3 భాగాలు ($3x45=135^0$) అపసవ్యదిశతో తిరిగాయి. అయితే పడమర నుంచి 3 భాగాలు గడియారపు అపసవ్యదిశలో తిరిగితే సమాధానం ఆగ్నేయం అవుతుంది.





4. గడియారంలో సమయం గం॥ 3 గంటలు అయింది. నిమిషాల ముల్లు తూర్పును సూచిస్తున్నది అనుకొంటే గంటలముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?

ఎ) తూర్పు బి) పడమర సి) ఉత్తరం డి) దక్షిణం

సమాధానం: (డి)

వివరణ :-





వాస్తవంగా 3 గంటల సమయంలో నిమిషాల ముల్లు ఉత్తరాన్ని సూచిస్తుంది. కాని ప్రశ్నలో తూర్పును సూచిస్తున్నదని ఉన్నది. అంటే గడియారపు సవ్యదిశలో 2 భాగాలు($2x45=90^0$) తిరిగిందని అర్థం. అదే విధంగా 3 గంటల సమయంలో గంటల ముల్లు వాస్తవంగా తూర్పున ఉంటుంది. ఇప్పుడు తూర్పు నుంచి 2 భాగాలు ($2x45=90^0$) గడియారపు సవ్యదిశలో తిరిగితే సమాధానం దక్షిణం అవుతుంది.



డాక్టర్ పండిటి మీనాక్షి పవన్
సీనియర్ ఫ్యాకల్టీ

దేశంలో 1,04,561 రకాల జంతుజాతులు

- భారతదేశ సమగ్ర జంతుజాలం పట్టిక విడుదల
- ప్రపంచంలోనే తొలిసారన్న కేంద్ర పర్యావరణ మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 30: జువాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా స్థాపించి 109 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశంలోని సమగ్ర జంతుజాలం పట్టికను రూపొందించినట్లు కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. వర్గీకరణ శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, విద్యావేత్తలకు ఎంతో ఉపయోగకరమైన ఈ పట్టికను రూపొందించడం ప్రపంచంలోనే తొలిసారి అని ఆయన చెప్పారు. ఆదివారం కోల్‌కతాలో 'భారతదేశ జంతుజాల చెక్‌లిస్టు పోర్టల్‌'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, దేశంలో మొత్తం 1లక్షా 4వేల 561 రకాల జంతుజాతులు ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. స్థానికంగా కనబడే జంతుజాలంతోపాటు, అంతరించిపోయే, షెడ్యూల్డ్ జాతుల పట్టికను ఈ జాబితాలో చేర్చినట్లు చెప్పారు. జీవవైవిధ్య పరిరక్షణలో భారతదేశం ముందంజలో ఉందని అన్నారు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ ప్రారంభించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంతో పాటు పులులు, చీతాల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు భారతదేశం జీవవైవిధ్య పరిరక్షణకు ఎంత చిత్తశుద్ధిగా వ్యవహరిస్తోందో తెలిపేందుకు ఉదాహరణలని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు.

స్వదేశీ చిప్‌తో ఆర్మీ కోసం మొబైల్ బేస్ స్టేషన్

దేశంలో ఇదే మొదటిసారి

- 4జీ చిప్‌ను తయారు చేసిన బెంగళూరు సంస్థ సిగ్నల్‌చిప్

న్యూఢిల్లీ, జూన్ 30: పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఇండియాలోనే అభివృద్ధి చేసిన సెమీ కండక్టర్(చిప్) సాయంతో భారత సైన్యం కోసం 4జీ మొబైల్ కమ్యూనికేషన్ బేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. బెంగళూరుకు చెందిన సిగ్నల్‌చిప్ అనే సంస్థ ఈ చిప్‌ను రూపొందించింది. ఇండియాలో స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన మొట్టమొదటి 4జీ చిప్ ఇదే కావడం విశేషం. ఈ చిప్‌తో సహ్యాద్రి పేరుతో వైర్‌లెస్ కమ్యూనికేషన్‌లో కీలకమైన నెట్‌వర్క్ ఇన్ బాక్స్(ఎన్ఐబీ)ను తయారు చేయగా.. ఆ ఎన్ఐబీలను భారత సైన్యం బిడ్డింగ్ ద్వారా సిగ్నల్ట్రాన్ అనే సంస్థ నుంచి సేకరించింది. ఆర్మీకి మొత్తం 20 సహ్యాద్రి నెట్‌వర్క్ బాక్స్‌లను సరఫరా చేశామని సిగ్నల్ట్రాన్ వ్యవస్థాపకుడు హిమాంశు ఖాస్నిస్ తెలిపారు. సిగ్నల్ చిప్ కంపెనీని కూడా ఈయనే 2010లో ప్రారంభించారు. "4జీ, 5జీ నెట్‌వర్క్‌ల కోసం సిగ్నల్‌చిప్ సంస్థ చిప్‌లను తయారు చేసింది. పూర్తి స్వదేశీ సాంకేతికతతో చిప్‌లను తయారు చేయడం ఇండియాలో ఇదే మొదటిసారి. ఆర్మీలో సంక్లిష్టమైన కమ్యూనికేషన్ వ్యవస్థ కోసం స్వదేశీ చిప్‌ను ఉపయోగించడంతో భద్రతాపరంగా ఎంతో మేలు జరుగుతుంది" అని ఖాస్నిస్ చెప్పారు. 7కిలోల బరువు ఉండే సహ్యాద్రి నెట్‌వర్క్ ఇన్ బాక్స్ వ్యవస్థ అత్యంత నాణ్యమైన వైర్‌లెస్ కమ్యూనికేషన్ అందిస్తుందని చెప్పారు. ఇండియాలో ఇప్పుడు ఏర్పాటు చేసిన మెజారిటీ బేస్‌స్టేషన్లు ఇండియాలో తయారు చేసినవి కాదు. కొన్ని ఇక్కడ తయారైనవి అయినా కూడా వాటిల్లో ఉపయోగించిన చిప్‌లు విదేశాలవి.

విజయవాడ హైవే..రహదారి నిర్వహణ నుంచి జీఎంఆర్ ఔట్

- నెలకు రూ.6కోట్ల మేర నష్టమే కారణం
- ఎన్‌హెచ్ఏఐ పరిధిలో మూడు టోల్‌గేట్లు
- తాత్కాలిక ఏజెన్సీలకు బాధ్యతల అప్పగింత


యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌గేటు

చౌటుప్పల్ రూరల్, జూన్ 30: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి(ఎన్‌హెచ్-65) నిర్వహణ బాధ్యతల నుంచి జీఎంఆర్ సంస్థ తప్పుకొంది. ఈ మేరకు యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు టోల్‌గేట్ల బాధ్యతలను వదులుకుంది. దీంతో.. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ఆదివారం అర్థరాత్రి నుంచి ఈ టోల్‌గేట్లను స్వాధీనం చేసుకుంది. టోల్ వసూలు బాధ్యతలను తాత్కాలికంగా మూడు ఏజెన్సీలకు అప్పగించింది. పంతంగి టోల్‌గేట్ బాధ్యతలను స్కైల్యాబ్, ఇన్‌ఫ్రా గ్రూపులకు.. చిల్లకల్లు టోల్‌గేట్ బాధ్యతలను కోరల్ ఇన్‌ఫ్రాకు అప్పగించింది.

12 ఏళ్ల అనుబంధం

అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో ఒకటైన విజయవాడ హైవే విస్తరణకు గతంలో ఉద్యమాలు జరిగాయి. దీంతో.. 2010లో అప్పటి యూపీఏ సర్కారు బిల్ట్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్(బీవోటీ) విధానంలో టెండర్లను ఆహ్వానించగా.. జీఎంఆర్ రూ.1,740కోట్లతో పనులను దక్కించుకుంది. యదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ వరకు 181 కి.మీ రోడ్డును నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసింది. 2012 నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు వద్ద టోల్‌గేట్లు ఏర్పాటయ్యాయి. 12 ఏళ్లుగా ఈ రహదారి బాధ్యతలను నిర్వర్తించిన జీఎంఆర్.. ఇప్పుడు తప్పుకోవడంతో.. తిరిగి ఎన్‌హెచ్ఏఐ తన అధీనంలోకి తీసుకుంది.

నష్టాలే కారణం..

పంతంగి టోల్ మీదుగా రోజుకు 35 వేల దాకా.. వారాంతాలు, సెలవు రోజుల్లో భారీ సంఖ్యలో వాహనాలు వస్తుంటాయి. అయినా.. తమకు ఈ రహదారి నిర్వహణతో నష్టం వాటిల్లుతోందని జీఎంఆర్ ప్రతినిధి ఒకరు తెలిపారు. నిజానికి 2025 జూన్ నెలాఖరు వరకు జీఎంఆర్ సంస్థకు టోల్ వసూలు హక్కులున్నా.. ఒక ఏడాది ముందుగానే బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు తెలిపారు. నెలకు రూ.6 కోట్ల మేర.. అంటే రోజుకు రూ.20 లక్షల చొప్పున నష్టం వస్తుండడంతోనే ఈ టోల్‌గేట్లను వదులుకున్నట్లు వివరించారు. ముందుగానే తప్పుకొంటున్నందుకు నష్టపరిహారం కూడా చెల్లించేందుకు జీఎంఆర్ సిద్ధపడడం గమనార్హం.! 2025లోగా ఈ రహదారిని ఆరు లేన్లకు అభివృద్ధి చేయాల్సి ఉన్నా.. దీనిపై జీఎంఆర్ కోర్టు నుంచి స్టే తెచ్చుకుంది.

విహారయాత్ర విషాదాంతం

- జలపాతంలో కొట్టుకుపోయిన కుటుంబం
- ముగ్గురి మృతదేహాలు లభ్యం.. ఇద్దరి గల్లంతు

పుణే, జూన్ 30: ఆదివారం కావడంతో సరదాగా జలపాతం చూసేందుకు వెళ్లిన కుటుంబం అందులో పడి గల్లంతైన ఘటన మహారాష్ట్రలోని లోనావాలా ప్రాంతంలో జరిగింది. అందులో తల్లి, ఇద్దరు పిల్లల మృతదేహాలు లభ్యం కాగా, మరో ఇద్దరు చిన్నారుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసుల కథనం ప్రకారం... హడప్సర్‌కు చెందిన షాహిస్త అన్సారీ(36) అనే మహిళ, ఆమె నలుగురు పిల్లలు కలిసి లోనావాలలో బుషీ డ్యామ్‌కు సమీపంలో ఉన్న జలపాతాన్ని సందర్శించేందుకు వెళ్లారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం పడుతుండటంతో జలపాతంలో నీటి ఉధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఇది గమనించని ఆ కుటుంబం అక్కడ కేరింతలు కొడుతోంది. ఇంతలోనే వచ్చిన పెద్ద ప్రవాహం ఒక్క ఉదుటున వారిని కొట్టుకుపోయేలా చేసింది. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. వీరిలో తల్లి అన్సారీ, అమీమా(13), ఉమేరా(8)ల మృతదేహాలు లభ్యమయ్యాయి. అద్నాన్, మరియా అనే ఇద్దరు చిన్నారుల కోసం గాలిస్తున్నాయి. కాగా, కొట్టుకుపోతూ కూడా కుటుంబ సభ్యులంతా ఒకరినొకరు పట్టుకొని సహాయం కోసం అర్థిస్తున్న హృదయ విదారకర దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అసోంలో 'క్యాష్ ఫర్ మార్క్స్' కుంభకోణం

- గువాహటి యూనివర్సిటీలో డిజిటల్ ట్యాంపరింగ్
- నగదుకు మార్కులు పెంచిన కంప్యూటర్ ఆపరేటర్లు
- 8 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

న్యూఢిల్లీ, జూన్ 30: అసోం రాష్ట్రంలో 'క్యాష్ ఫర్ మార్క్స్' కుంభకోణం వెలుగులోకి వచ్చింది. విద్యార్థుల మార్కులు పెంచడం కోసం యూనివర్సిటీ సిబ్బంది నగదు తీసుకున్నట్లు బయటపడింది. దాంతో డిజిటల్ ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు అనుమానిస్తున్న 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. గువాహటి యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న గణేశ్ లాల్ చౌదరి కళాశాలకు చెందిన అజీజుల్ హక్ అనే విద్యార్థికి వాస్తవంగా వచ్చిన మార్కులకు... మార్క్‌షీట్‌లో మార్కులకు మధ్య వ్యత్యాసం ఉండటంతో సీఐడీ విచారణ చేపట్టింది. పలు సెమిస్టర్లలో మార్కులను పెంచేందుకు గాను కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 10 వేలు చెల్లించినట్లు విద్యార్థి అంగీకరించాడు. ఈ కేసుకు సంబంధించి కీలక నిందితుడు కె కృష్ణమూర్తి ఇప్పటికే అరెస్టు అయ్యాడు. మరికొంత మంది అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. డిజిటల్ ట్యాంపరింగ్ వ్యవహారంలో మరింత లోతుగా దర్యాప్తు జరుపుతామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. పది మంది విద్యార్థుల మార్కులు పెంచినట్లు తేలిందని, ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సీఐడీ వర్గాలు తెలిపాయి.

నేటి నుంచి 'స్టాప్ డయేరియా'

- చిన్నారుల్లో డయేరియా నివారణకు ప్రత్యేక కార్యక్రమం
- ఏపీలో డయేరియాపై మంత్రి సత్యకుమార్ సీరియస్
- నిపుణుల కమిటీ ఏర్పాటుకు, ప్రత్యేక విధివిధానాలకు ఆదేశం



అమరావతి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకూ 'స్టాప్ డయేరియా' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆరోగ్యశాఖ సర్వ సన్నద్ధమయింది. ఐదేళ్లలోపు చిన్నారుల్లో ప్రాణాంతకంగా మారుతున్న డయేరియా వ్యాధిని నిరోధించి మరణాల బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు చిన్నారుకు ఓఆర్ఎస్ ఇవ్వడంతో పాటు రెండు వారాల పాటు జింక్ ట్యాబ్లెట్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు క్యాంపెయిన్ చేస్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య వసతుల్లో సరైన నిర్వహణ, అవసరమైన వైద్య సామగ్రి లభ్యతను నిర్ధారించడం, స్వచ్ఛమైన నీటిని అందుబాటులోకి తేవడం, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, సురక్షితమైన తాగునీరు అందించడం వంటి కార్యక్రమాలు చేస్తారు. అందులో భాగంగా స్టాప్ డయేరియా కార్యక్రమానికి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. డయేరియా, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక విధివిధానాలు తయారీకి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో డయేరియా తీవ్రస్థాయిలో పెరగడాన్ని ఆయన సీరియస్‌గా పరిగణించారు. డయేరియా ముందస్తు నివారణకు ఆరోగ్యశాఖలో ఎలాంటి విధివిధానాలూ లేకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసేశారు. అధికారులు కూడా వ్యాధులు ప్రబలిన తర్వాత స్పందించడం తప్ప ముందస్తుగా చర్యలు మాత్రం చేపట్టకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ఇకనైనా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

వైసీపీ ప్రభుత్వంలో వంచనకు గురయ్యాం

- చంద్రబాబుతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం


టీడీపీ నేత వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ, వార్డు సచివాలయ సంఘ నేతలు

విజయవాడ (గవర్నర్ పేట), జూన్ 30 : వైసీపీ ప్రభుత్వంలో దగా పడ్డామని, వంచనకు గురయ్యామని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో ఆదివారం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, టీడీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలకు జీవో 423 ఇచ్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా పదోన్నతి కల్పించడానికి తెచ్చిన జీవో 166ను అమలు పరచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగులకూ లేనటువంటి యూనిఫాం వ్యవస్థను సచివాలయ ఉద్యోగులకు తీసుకొచ్చారన్నారు. ఎంతో అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందడం ఖాయమని, తమ సమస్యలు కూడా పరిష్కారమవుతాయన్న నమ్మకముందని చెప్పారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం అజయ్‌కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని టీడీపీ నాయకుడు కొండారెడ్డి వరప్రసాద్‌కు అందజేశారు.